స్థాపకులు : నెల్లూరు వెంకట్రామకాటయ్యగారు

ప్రస్తుత : నెల్లూరు శ్రీకాంతయ్యగార్లు

జమీన్‌రైతు

సంపుటి : 77 సంచిక :7 17.2.2006 శుక్రవారం 12పేజీలు వెల: రూ.3.00

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్‌టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో , అన్ని హంగులతో బాంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ☆☆☆ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3, Phones : 2317777 - 10 Lines

రాజ్యసభ కోసం సిపిఐ సాష్టాంగదండప్రమాణం

రాజ్యసభ ఎన్నికలు రాష్ట్ర సిపిఐ నేతల నోట్లో నీరూరిస్తున్నది. ఈ పెద్దల సభలో ప్రవేశం తమంతట తాముగా కల కూడా కనలేమన్న నిజం వారికి తెలుసు. అడగకుండానే ఆ అదృష్టం పట్టిస్తానని హామీ ఇచ్చాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి. మళ్లీ ఆయన మనసు ఎక్కడ మారుతుందోనన్న భీతితో, ముఖ్యమంత్రి మెప్పు కోసం తహతహలాడిపోతున్నారు వారు. రాష్ట్ర సిపిఐ కార్యదర్శి నారాయణ పోలవరం అఖిలపక్ష సమావేశంలో మాట్లాడిన తీరు ఈ ఆరాటాన్ని ప్రతిఫలింప చేసింది. తమకు సోదరుల వంటి మార్క్సిస్టులను కూడా ప్రక్కకు నెట్టి, కాంగ్రెస్ వాదులకంటే మిన్నగా వైఎస్ వాదనను సమర్థించారాయన. ఒక రకంగా ముఖ్యమంత్రికి సాష్టాంగ దండ ప్రణామం చేస్తున్నట్లే కన్పించింది ఆ వరస చూస్తుంటే..

పోలవరంపై సిఎం పట్టు!

పోలవరం ప్రాజెక్ట్ వివాదంలో చిట్టచివరి విజయం తనదే అవుతుందన్న ధీమాతో వున్నారు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు. తెహ్రి, నర్మద డ్యాంల తర్వాత దేశంలో మళ్లీ అంతటి రాజకీయ వివాదాన్ని,సంచలనాన్ని సృష్టిస్తున్నది పోలవరం ప్రాజెక్ట్. తమ రాజకీయ ఉనికి కోసం మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించిన రగడ చిలికి చిలికి గాలివానలా మారుతుంది. ఇరు పక్షాల మధ్య పంతాలు, పట్టింపులకు దారి తీస్తున్నది. ఎట్టి పరిస్థితులలోను ఇప్పుడు తలపెడుతున్న రూపంలో ప్రాజెక్ట్ కట్టడానికి లేదని సిపిఎం రాష్ట్ర నేత బివి రాఘవులు మంకు పట్టు పడుతున్నారు. అవసరమైతే ఈ విషయంలో ప్రధానమంత్రిని, సోనియా గాంధీని కూడా ఒత్తిడి చేయాలని వారు ఆలోచిస్తున్నారు. అదే సమయంలో ఆరు నూరైనా నూరు ఆరైనా తాను అనుకున్న చోటే పోలవరం ప్రాజెక్ట్ కట్టి తీరుతానని శపథం చేస్తున్నాడు ముఖ్యమంత్రి.

రాయలసీమ నీటి కరవు తీర్చను పోలవరం మినహా వేరే మార్గాంతరం లేదన్నది సిఎం అభిప్రాయం!

ప్రాజెక్ట్‌కు ప్రస్తుతం ఇంజనీర్లు తయారు చేసిన డిజైన్ ప్రకారం ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాలలోని గిరిజన ప్రాంతాలలో అధిక భాగం నీటి మునిగిపోతుందన్నది కమ్యూనిస్టుల అభ్యంతరం. తరతరాలుగా ఈ అడవులలో, కొండ కోనలలో నివాసం ఏర్పర్చుకుని బ్రతుకుతున్న గిరిజనుల జీవితాలు దీనివల్ల ఛిద్రమై పోతాయన్నది వారి వాదన. అయితే నిర్వాసితులయ్యే గిరిజనులకు తాము అత్యద్భుత వరిహారం అందజేయబోతున్నామని; వారికి భూమి, ఇళ్ల వసతి ఇస్తామని, ఇక్కడకంటే మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. అయితే ఈ హామీలతో కమ్యూనిస్టులు సంతృప్తి చెందడం లేదు.గిరిజనులకు వున్న జీవించే హక్కును ఈ ప్రాజెక్ట్ కాల రాస్తున్నదని; గతంలో కట్టిన ప్రాజెక్ట్‌ల చరిత్ర చూస్తే, నిర్వాసితులకు ఎప్పుడూ ఎక్కడా న్యాయం జరగలేదని; ప్రాజెక్ట్ కట్టబోయే ముందు

కొరవ 7వ పేజీలో

నోముల వద్ద నిష్ఠూరం

అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు, శాసనసభా మందిరాలలోనే ముఖ్యమంత్రిని కలిసి తమకు కావలసిన పనులు చేయించుకోవడం ఎమ్మెల్యేలకు అలవాటు. అన్ని పార్టీల ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి స్థానం వెనుక క్యూ కడుతూ వుంటారు. ఈ అలవాటు ప్రకారం సిపిఎం శాసనసభా పక్షం నేత నోముల నరసింహయ్య మొన్న బుధవారం రోజు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లారు. ఆ సమయంలో ద్రోణంరాజు మృతికి సంతాప తీర్మానంపై గంభీరంగా చర్చ జరుగుతూ వుండింది. నరసింహయ్య తన దగ్గరకు రాగానే, అతడి చేతిలోని కాగితాలు తీసుకుని ప్రక్కన పెట్టి, బివి రాఘవులు ప్రకటనలపై క్లాస్ తీసుకోవడం మొదలు పెట్టారు ముఖ్యమంత్రి. పోలవరంపై మీరు అనవసరంగా రచ్చ చేస్తున్నారు; మీకు ఏమి కావాలో మీకే తెలియడం లేదు అని వ్యంగ్యంగా

కొరవ 7వ పేజీలో

శ్రీ వెంగాకమ్మ పరమేశ్వరి దేవస్థానము

సూక్కూరుపేట, నెల్లూరు జిల్లా

ఫోన్: 242076

కుంభాభిషేక ఆహ్వానము

తేది 19.02.2006 ఆదివారం ఉ॥7.42ని॥లకు



ఏడు అంతస్థుల రాజగోపుర కుంభాభిషేకము. శ్రీ వినాయకస్వామి ప్రతిష్ఠ, నవగ్రహ ప్రతిష్ఠ, నాగప్రతిష్ఠ, శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్ఠ, కోష్టాదేవతల ప్రతిష్ఠ జరుగును. కావున భక్తులెల్లరూ పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.





కె. పెంచలరెడ్డి
కార్యనిర్వహణాధికారి



వేనాటి రామచంద్రారెడ్డి
ఛైర్మన్

ధర్మకర్తల మండలి సభ్యులు


వాసంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి
వేనాటి జనార్దనరెడ్డి
శ్రీమతి పిట్ట సుహాసిని
జి.వి.సుబ్బారావు
బండారు అంజనేయులు
ముచ్చకాల రామయ్య
కర్లపూడి సురేష్
ఎన్.వి.రమణయ్య

15 వ వార్షికోత్సవ సంబరాలు

అన్ని కంపెనీల వాచ్‌లపై 5% నుండి 40% వరకు డిస్కౌంట్ కలదు

ఖాతాదారుల సేవలో 15 వసంతాలు పూర్తి చేసుకొని నేడు 15వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భముగా మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతాభివందనములు.

సదా మీ ఆదరణ కోరుతూ....



వై.డి.బాలాజి చౌదరి



వై.డి.గురు

బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్ : 2324423

బాలాజి ప్లాజా
నర్తకి థియేటర్ ఎదురుగా, నెల్లూరు. ఫోన్ : 2332178










ప్రతి సెల్‌ఫోన్ కొనుగోలు పై ఉచిత బహుమతులు కలవు.

ఈ అవకాశం ఫిబ్రవరి 26 వరకు మాత్రమే




జన్మదిన శుభాకాంక్షలు

కార్యకర్త నాయకుడు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి, ఎమ్పీ..
ఏ పదవిలైనా నిఖార్సైన నమూనా మీరు...
ఏ పదవులు మిమ్మల్ని వరించక పోవడం... అవి చేసుకున్న దురదృష్టానికి
ప్రజల మనిషి, మా పెద్దాయన

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారికి

జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,
మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో
వర్ధిల్లాలని కోరుకొంటూ...
హృదయ పూర్వక శుభాకాంక్షలు
తెలియజేస్తున్నాను.





బుర్లా నాగార్జునరెడ్డి
నేదురుమల్లి యువసేన


సంగం బ్యారేజిని సాధించిన శీనయ్య

సంగం బ్యారేజి నిర్మాణానికి పచ్చ జెండా ఊపింది రాష్ట్ర ప్రభుత్వం. నూట పదహారు కోట్ల రూపాయల పెట్టుబడితో శిథిలమై పోయిన బ్యారేజీని పునర్నిర్మిస్తారు. రేపు 25తేది పల్లెబాటలో భాగంగా జిల్లా పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి దీనికి భూమి పూజ జరుపుతారు. కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వ్యక్తిగత విజయం ఇది.



సంగం వద్ద పెన్నానదిపై ఆనకట్ట పునర్నిర్మాణానికి ఎన్నో ఏళ్ల నుంచి ప్రయత్నం జరుగుతూ వుంది. మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి తాను పదవిలో వున్న పదేళ్ల పాటూ దీన్నొక నినాదంగా వాడుకున్నాడు. ఒకసారి బ్యారేజి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర కూడా తలపెట్టాడు. అయితే యాత్ర ఒంగోలు చేరేసరికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా గద్దించడంతో, విరమించుకుని వెనక్కు వచ్చేశాడు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎన్నికల సమయంలో ఈ హామీ చేశాడు. దానికి తగినట్లే రాజశేఖరరెడ్డి గారు పెద్ద ఎత్తున జలయజ్ఞం ప్రారంభించడంతో తన పని సులువై పోతుందనుకున్నాడు శీనయ్య. కానీ, బ్యారేజి ప్రతిపాదనను ఒక వర్గం ఇంజనీర్లు పూర్తిగా వ్యతిరేకించడంతో ఆ ప్రయత్నానికి బ్రేక్ పడింది. సోమశిల రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం నీరు నింపబోతున్నాము కాబట్టి మరొక బ్యారేజి అవసరం లేదని; సంగం ఆనకట్ట ఆయకట్టుకు కావలసిన నీటిని కొంచం కొంచంగా సోమశిల నుంచి వదలుకోవచ్చునని అభ్యంతరం చెప్పారు ఇంజనీర్లు. బ్యారేజి పునర్నిర్మాణం పూర్తి స్థాయిలో జరగాలంటే, ఎగువ భాగానకొన్నిభూములు,గ్రామాలు మునిగిపోతాయని; పుష్కలంగా నీటి వసతి వున్న పొలాలను, అన్ని విధాల అభివృద్ధి చెందిన గ్రామాలను ముంచి బ్యారేజి కట్టడం వల్ల ఏమి ప్రయోజనమని ఆక్షేపించారు వీరు. అయితే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తన ప్రయత్నం వదలి పెట్టలేదు. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా పట్టువదలని విక్రమార్కుడి వలె ముఖ్యమంత్రి వద్ద ఉడుం పట్టు పట్టి, దానికి మంజూరు సాధించుకుని వచ్చాడు.


ఎప్పుడో నూట పాతికేళ్ల క్రితం కట్టిన ఆనకట్ట ఇది. సర్ ఆర్థర్ కాటన్ పుణ్యం. దాని క్రింద కోవూరు, నెల్లూరు డెల్టాలలో విస్తారమైన భూమి సాగులో వుంది. కనిగిరి రిజర్వాయర్, కనుపూరు కాలువ, నెల్లూరు చెరువు వంటివన్నీ ఈ ఆనకట్ట నీటితోనే నింపవలసినవే. ఇటీవల కాలంలో సంగం ఆనకట్ట వద్ద పెద్ద ఎత్తున ఇసుక మేటవేయడంతో ఆ బ్యారేజి పనికిరాకుండా పోయింది. పట్టుమని పది చెంబుల నీళ్లు కూడా నిలపలేని దుస్థితికి చేరుకున్నది. దానితో ప్రతి ఏటా రైతులు ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలు వేసి, కొద్దో గొప్పో నీళ్లు నిలబెట్టుకుని వాడుకుంటున్నారు. ఆనకట్ట వద్ద నీటి మట్టం బాగా పెరిగి, ఒత్తిడి వస్తే తప్ప కనుపూరు కాలువకు నీరు చేరవు. దాని స్లూయిస్ కొంచం ఎత్తులో వుండడం వల్ల ఈ పరిస్థితి. అందువల్ల ఇంజనీర్లు చెప్పినట్లు సోమశిల రిజర్వాయర్‌తో సంగం ఆనకట్ట ఆయకట్టుకు రైతాంగానికి పూర్తిస్థాయి ప్రయోజనం వుండదు. అక్కడ నుంచి నీరు వదిలినా ఇక్కడ నిలకట్టలేని పరిస్థితి కదా? నెల్లూరు జిల్లాకు చిరపరిచితుడైన ఇరిగేషన్ కార్యదర్శి సతీష్‌చంద్ర ఈ విషయంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి బాగా సహాయ పడ్డాడు. ఆయనకు సంగం ఆనకట్ట పరిస్థితి స్వయంగా తెలుసు కాబట్టి, ప్రిన్సిపల్ సెక్రటరీ శర్మ వంటి వారికి నచ్చ చెప్పి ఒప్పించాడు. మరొక ప్రక్క శీనయ్య తనను పట్టిన పట్టు వదలక పోవడంతో, ముఖ్యమంత్రి కూడా సరే అనక తప్పలేదు.



పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యే పదవికి సార్థకత చేకూర్చే నిర్మాణం ఇది. రాజకీయంగా ఎంతో అనుభవం, పలుకుబడి కల్గిన వారు చేయలేని పనిని,

తొలి ఐదు పేజీలో

రాజకీయాల్లో రారాజు మీరే...!



ఉపాధ్యాయుడిగా జీవన ప్రస్థానం
ప్రారంభించి... స్వయంకృషితో
ముఖ్యమంత్రిగా ఎదిగిన
అరుదైన నేత మీరు...
ఎందరో సామాన్యులను
నాయకులను చేసిన సవ్యసాచి మీరు...
మిడిసిపాటుతో ఎందరు ఎగసి పడినా
నెల్లూరు రాజకీయాల్లో రారాజు మీరే...

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారికి

71వ జన్మదినోత్సవ శుభాకాంక్షలతో...

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు



వై.హర్షవర్ధనిరెడ్డి
మండలాధ్యక్షులు, సూళ్లూరుపేట



దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి
వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, సూళ్లూరుపేట

ప్రాచీనంతో ఒరిగేదేముంది?

తెలుగుకు ప్రాచీన భాష హోదా ఇవ్వక పోవడాన్ని పెద్ద వివాదంగా మలుస్తున్నారు రాజకీయవాదులు. తమిళానికి ఆ గౌరవం కట్టబెట్టి, తెలుగును ప్రక్కన పెట్టడం సహించరాని నేరంగా చిత్రిస్తున్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎలికె ప్రసాద్ ఈ వివాదాన్ని న్యాయస్థానాలకు తీసుక వెళ్లారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆ కేసులో తనకూ పాత్ర కల్పించమని ఒక దరఖాస్తు సమర్పించాడు. ఆ పార్టీ ఎమ్మీలు పార్ల మెంటులో చర్చకు ప్రయత్నిస్తున్నారు. మనల్ని చూసి కన్నడ భాషాభిమానులు కూడా వీధులలోకి వస్తున్నారు. తెలుగు భాషకు ప్రాచీనత్వ హోదా నిజంగా అంత ప్రాధాన్యత కల్గిన అంశమా? అది రానందువల్ల తెలుగు భాషకు నష్టం జరుగుతుందా? అది వచ్చీ రాగానే మన భాష బహుముఖాలుగా వికసిస్తుందా?

దేశంలోని ప్రాచీన భాషలకు పునరుజ్జీవనం కల్గించడానికి కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఒక పథకం చేపట్టింది. కనుమరుగై పోయిన, శిథిలమౌతున్న తాళపత్ర గ్రంథాలు, ఇతరత్రా సాహిత్యాలను వెలుగులోకి తెచ్చి, వాటిని కొత్తగా గ్రంథస్తం చేయడం, కంప్యూటర్లకెక్కించి శాశ్వతీకరించడం ఈ పథకం ఉద్దేశం. భాషలకు ప్రాచీనత్వ హోదా ఇవ్వడానికి మొదట వెయ్యేళ్ల సాహిత్య చరిత్ర అని అర్హత నిర్ణయించారు. ఆ మాత్రం చరిత్ర చాలా భాషలకు వున్నట్లు తేలడంతో, అన్నిటికి నిధులు సరిపోవని భావించి, పదిహేను వందలేళ్ల ప్రామాణికతను నిర్దేశించారు. దక్షిణ భారత దేశంలో తమిళానికి దాదాపు మూడువేల ఏళ్ల చరిత్ర వుంది కాబట్టి, వారి భాష సులభంగా ఈ హోదాను సంపాదించుకోగల్గింది. తెలుగు భాషలో తొలి సాహిత్యం నన్నయ భారతం అని ఇంతకాలం వాదిస్తూ వచ్చారు మన పండితులు. నన్నయ్య వయస్సు వెయ్యేళ్లు మాత్రమే కావడంతో, ప్రాచీనత్వ హోదాకు అర్హత రాలేదు. దానితో తెలుగుకు ఎక్కడలేని అన్యాయం జరిగి పోతుందన్న గోల మొదలైంది. డిఎంకె నేతలు, తమిళ భాషా గౌరవాన్ని పెంచడానికి కుట్ర పన్నారని; కేంద్ర ప్రభుత్వంలో తమకు గల పలుకుబడి ఉపయోగించి తమిళం తప్ప మరే దక్షిణాది భాషా ఆ అర్హతకు నోచుకోకుండా నిబంధనలు రూపొందింప చేశారని తెలుగుదేశం నేతల ఆరోపణ. ఈ ఆరోపణలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి తెలుగు భాష అన్నా, తెలుగు వారన్నా చులకన అనే అభిప్రాయం ప్రచారం చేయాలన్నది తెలుగుదేశం వాదుల ప్రయత్నం. తెలుగు వారి ఆత్మగౌరవం అన్న నినాదాన్ని పునాదిగా చేసుకుని పుట్టిన పార్టీ కాబట్టి, తమకు మాత్రమే ఎక్కడలేని మమతా యని జనాన్ని తెలుగు మీద నురాగాలు వున్నా నమ్మించాలన్నది వారి తాపత్రయం.

జిమ్మిర్తైము

ఈ వివాదంలో రాజకీయ ప్రయోజనాలు తప్ప తెలుగు భాషాభివృద్ధిపై మక్కువ కన్పించడం లేదు. తెలుగు భాషకు నిజంగా జరుగుతున్న నష్టం ప్రాచీన సాహిత్యం ప్రచారం కాకపోవడం వల్ల కాదు; సమకాలీన వ్యవహారాలలో తెలుగు భాష వాడకం లోపించడంవల్లనే నిజమైన నష్టం జరుగుతున్నది. ఎన్ని అధికార భాషా సంఘాలు పెట్టినా, ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా ప్రభుత్వ వ్యవహారాలలో కూడా తెలుగు వాడకం పెరగడం లేదు. సెక్రటరియేట్ నుంచి ఒక్క ఉత్తర్వు కూడా తెలుగులో విడుదల కావడం లేదు. సాంకేతిక విద్యకు సంబంధించి తెలుగులో బోధనకు ఎటువంటి ప్రయత్నం జరగడం లేదు. రష్యా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో విద్యా బోధన, ప్రభుత్వ వ్యవహారాలు, ప్రయివేటు వ్యాపారాలు కూడా వారి వారి మాతృ భాషలలోనే జరుగుతాయి. తెలుగుతో సహా మన దేశంలోని ఏ భాషకూ ఇటువంటి అవకాశం లేదు. ఇంజనీరు కావాలన్నా, డాక్టర్ చదవాలన్నా ఇంగ్లీషు మాత్రమే ఆధారం మనకు. ఆ ఇంగ్లీషు భాషా వాడకం వల్లనే ఈనాటి యువతరం కంప్యూటర్ రంగంలో దేశ విదేశాలలో ఉపాధి పొందగలుగుతున్నది. దానితో తెలుగులో పాఠాలు చెప్తామంటే ఏ తల్లితండ్రి కూడా తమ పిల్లలను స్కూళ్లకు పంపడం లేదు. పంపితే ఆ పిల్లలు చదువు ముగించే నాటికి ఎందుకూ పనికిరాని వారుగా తయారు కావలసి వస్తున్నది. ఈ నేపథ్యంలో తెలుగు భాష భవిష్యత్తు తలచుకుంటే ఆందోళన కల్గుతున్నది. ఈ సమస్యను పరిష్కరించడం అంత సులభం కాదు.

మరొక ప్రక్క గత యాభై ఏళ్లలో తెలుగులో వాడకం తీరే మారిపోయింది. గ్రాంథిక భాష పూర్తిగా అదృశ్యమై పోయింది. గ్రాంథిక భాషలో వున్న సాహిత్యాన్ని చదవడం కాలేజీలలో చదువు చెప్పే తెలుగు పండితులకు కూడా చేత కావడం లేదు. సామాన్య జనం సంగతి చెప్పనే అవసరం లేదు. ఈ పరిస్థితులలో ప్రాచీన సాహిత్యాన్ని పునరుద్ధరిస్తే, దాన్ని చదివే వారెవరు; చదివి అర్థం చేసుకోగలిగిన వారెందరు? తెలుగుకు ప్రాచీన భాషా హోదా వచ్చినందువల్ల ఒకటి రెండు వందల కోట్ల రూపాయల నిధులు వస్తాయి; దానితో ఒకటి రెండు పరిశోధనా సంస్థలు బాగు పడతాయి. అంతకు మించి ప్రజలకు కానీ, భాషకు కానీ జరిగే ఉపయోగం ఏదీ లేదన్న మాట వాస్తవం. ప్రాచీన సాహిత్యంపై పరిశోధన జరగడం మంచిదే; అయితే అంత మాత్రాన ఆ పరిశోధన లేనందువల్ల తెలుగు భాషకు ఏదో అపకారం జరిగి పోతుందని గగ్గోలు పెట్టడం కేవలం రాజకీయ రచ్చ తప్ప మరేమీ కాదు. పండితులు, పరిశోధకులకు పరిమితం కావలసిన భాషా అంశాలలో రాజకీయ వాదులు, పార్టీల ప్రమేయం అనవసరమే కాదు, అనర్థదాయకం కూడా.

జిమ్మిర్తైము

17-2-1956

పేజీలు: 12 వెల:0-2-0

అమృతసర్ కాంగ్రెస్ సందేశం

భారత జాతీయ కాంగ్రెస్ 61వ మహాసభ సందేశాన్ని పాఠకులకు వివరించే ముందు ఆ సభ ప్రాంతమైన - అమృతసర్ ప్రాముఖ్యతను, చారిత్రికాంశాలను తెలియజేయడం సముచితంగా వుంటుంది. పంజాబు రాష్ట్రంలో అమృతసర్ అత్యంత ప్రాముఖ్యమైన పెద్ద నగరం. ఉత్తర హిందూస్థానంలోని గొప్ప వ్యాపార కేంద్రాల్లో యిదొకటి. నేడది ఇండియా పాకిస్తాన్ పశ్చిమోత్తర సరిహద్దులో వాగా అనే ప్రాంతానికి 16 మైళ్ల దూరంలో గలదు. దేశ విభజనాంతరం అది సరిహద్దు పట్టణంగా వుంటున్నా, ఇంతకు ముందున్న వ్యాపారం నేడక్కడ కనిపించక పోయినా, దాని పూర్వ వైభవం ఏ మాత్రం తగ్గినట్లగుపించదు.

విషయ నిర్ణయ సభలు

9తేదీన ప్రారంభమైన కాంగ్రెసు విషయ నిర్ణయ సభ అనేక తీర్మానాలను ఆమోదించింది. వాటిలో అంతర్జాతీయ వ్యవహారాలు, ఆర్థిక విధానం, రాష్ట్రాల పునర్నిర్మాణమునకు సంబంధించిన తీర్మానాలే అత్యంత ప్రధానమైనవి. కాంగ్రెస్ నియమావళికి సవరణ ఆమోదించబడింది.

ఆర్థిక విధానం తీర్మానాన్ని గుల్జారీలాల్ నందా ప్రవేశ పెట్టాడు. దానిలో తృతీయ ప్రణాళిక లక్ష్యాలు, ఆశయాలను గూర్చి సుదీర్ఘంగా నందా వివరించారు. ఆ తీర్మానంపై దాదాపు 24 సవరణలు వచ్చినవి గాని అందులో నూనె ఖనిజాల

50 ఏళ్ల క్రితం

పరిశోధన కార్యక్రమం చేపట్టాలన్న కెడి మాలవ్యా సవరణ మాత్రమే నెగ్గింది. మిగిలిన సవరణలు వీగిపోయినవి. విషయ నిర్ణయ సభ ప్రభుత్వ ఆర్థిక విధానమును 'ద్వితీయ పంచవర్ష' ప్రణాళిక ముసాయిదాను స్థూలంగా ఆమోదించింది. ఈ తీర్మానంలో, ఆవడిలో వుపయోగించబడిన 'సోషలిస్టు సరళి సమాజం' అన్న పదజాలం స్థానంలో 'సోషలిస్టు సమాజం', 'సోషలిస్టు ధ్యేయం' అన్న పదజాలం వుపయోగించడం బట్టి, కాంగ్రెసు పార్టీ సోషలిస్టు సమాజ నిర్మాణమే తన ధ్యేయంగా పెట్టుకొన్నదని సువిదితమైంది.

వావిళ్ల శాస్త్రి గారి నిర్యాణం

వావిళ్ల సంస్థ వ్యవస్థాపకులు, త్రిలిఙ్గ పత్రిక సంపాదకులు, భాషోద్ధారక, కళా ప్రపూర్ణ, బ్రహ్మశ్రీ వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రులు గారు 9.2.1956తేది రాత్రి 12 గంటలకు మదరాసులో వారి స్వగృహములో అస్తమించిరని తెలుపుటకు మిక్కిలి చింతిల్లుచున్నాము. శాస్త్రి గారు 14 సంవత్సరములుగా పక్షవాతం వ్యాధితో బాధపడుతూ మంచము పట్టియుండి తన 72 ఏట పరమపదించారు. వీరి మరణానికి చింతిల్లుచున్న వీరి సతీమణి, బంధుమిత్రులకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

వెంకటేశ్వర శాస్త్రుల వారు శ్రీ.శ. వావిళ్ల రామస్వామి శాస్త్రుల వారి పుత్రులు. శాస్త్రి గారు నెల్లూరు జిల్లా అల్లూరు గ్రామంలో 1.4.1884 తేదీన జన్మించారు. చెన్న పట్నంలో విద్యాభ్యాసన మొనర్చి ఎఫ్ఏ ప్యాసయినారు. తండ్రి గారు ప్రారంభించి అప్పగించి పోయిన 'వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్సు' ప్రచురణ సంస్థను విస్తరింపజేసి, తెలుగు, సంస్కృతం, అరవము, హిందీ

తరువ 10వ పేజీలో

శ్రీవారిని 'రోమింగ్' స్వామి చెయ్యొద్దు

కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని భక్తులకు చేరువ చేయాలన్న వుద్దేశంతో ఊరూరా తిప్పి కళ్యాణోత్సవాలు చేస్తున్నారు. పాండిచ్చేరిలో జరిగిన కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీవారి విలువైన నగ కనపడకుండా పోయినట్లు పత్రికల్లో వార్త లొచ్చాయి. స్వామి భక్తులను ఈ వార్త ఎంతో బాధ పెట్టింది. స్వామి వారి కళ్యాణోత్సవాన్ని 'తిరుమల'కే పరిమితం చేయడం పరమోత్తమం. ఊరూరా తిప్పి ప్రాచుర్యం కల్పించాల్సిన స్వామి ఏడుకొండలవాడు కాడని పాలకవర్గం గ్రహిస్తే మంచిది.

నెల్లూరు వాస్తు రామచంద్ర

నెల్లూరు ప్రతిష్ట పెంచిన రొట్టెల పండుగ

భక్తే ఆలంబనగా నెల్లూరు బారా షహీద్ దర్గా వద్ద ఈ యేడు నాలుగు రోజుల పాటు జరిగిన రొట్టెల పండుగ నెల్లూరు ప్రతిష్ట పెరిగేలా చేసింది. మతాలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి, దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు ఈ పండుగకు హాజరయ్యారు. ప్రపంచంలో మతాలకు సంబంధం లేకుండా జరిగే గొప్ప పండుగగా ఈ పండుగను అభివర్ణించవచ్చు. యేటికేడాది పండుగకు వచ్చే భక్తులు పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం మరింత ఘనంగా ఈ పండుగ జరిపే ఏర్పాటు చేయాలి. దర్గా వద్ద భక్తులకు కనీస వసతులు సమకూర్చాలి.

నెల్లూరు పి.అరుణకుమారి

దుస్థితిలో టిటిడి కళ్యాణ మండపాలు

రాష్ట్రమంతటా పలు పట్టణాలలో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాలను నిర్మించింది. చాలాచోట్ల ఇవి దుస్థితిలో వున్నాయి. కొన్నిచోట్ల సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. కళ్యాణ మండపాల్లో గతంలో టిటిడి ప్రచురించిన ఆధ్యాత్మిక పుస్తకాలు అందుబాటులో వుండేవి. నేడు వెతికి చూసినా కనపడడం లేదు. తిరుమల దేవస్థానం ఆదాయం కోట్లాది రూపాయలు పెరుగుతున్నా కళ్యాణ మండపాల రిపేర్లు, ఆధ్యాత్మిక ప్రచారంలో వెనుకబడడం బాధాకరం.

గూడూరు సిహెచ్ సురేష్‌బాబు

పాకిస్తాన్‌ను విజేతను చేయడం బాధాకరం

ఫిబ్రవరి 6తేది భారత్ - పాకిస్తాన్‌ల మధ్య జరిగిన వన్‌డే క్రికెట్ మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో పాకిస్తాన్‌ను విజేతగా ప్రకటించడం ఆట గాళ్ల లక్షణం కాదు. ఈ ఆటలో భారత్ 47వ ఓవర్లో ఏడు వికెట్ల నష్టానికి 315 పరుగులు చేయగా పాకిస్తాన్ ఇన్నే ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 311 పరుగులు మాత్రమే చేసింది. వెలుగు లేని కారణంగా ఆటను రద్దు చేస్తూ లక్ష్యం సాధించని జట్టును విజేతగా ప్రకటించడం క్రికెట్ అభిమానులను బాధపెట్టింది. ఆట గెలిచి విజేతగా నిలవాలి కాని ఈ తప్పుడు పద్ధతులు ఏమిటో అర్థం కావడం లేదు.

జనవాణి

నెల్లూరు కె.హరినాథరావు

డాక్టర్ శాంతకు అభినందనలు

క్యాన్సర్ వ్యాధి ఎంతటి భయంకరమైన వ్యాధో తెలియంది కాదు. ఈ వ్యాధి గ్రస్తులకు తన అమృత హస్తాలతో స్పృశించి, మానసిక ధైర్యంతో జీవితంలో ముందడుగు వేసేలా చేసిన అద్భుత వ్యక్తి డాక్టర్ శాంత. మానవ సేవే మాధవ సేవయన్న మదర్ థెరిస్సా స్ఫూర్తితో 70 ఏళ్ల వయస్సులో కూడా క్యాన్సర్ రోగులకు ఆమె చేస్తున్న సేవకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదు ప్రకటించడం సంతోషకరం. క్యాన్సర్ రోగులకు మద్రాసులోని అడయార్ ఇన్‌స్టిట్యూట్ చేసిన సేవలకు ఈ అవార్డు ఒక గుర్తింపని చెప్పొచ్చు.

నెల్లూరు బి.వట్టాభిరామయ్య

తుచ్ఛమైనదా ఈ శరీరం?

ఋషులు, గొప్ప గొప్ప గురువులు, పెద్ద రచయితలు దేవుడిచ్చిన శరీరాన్ని తుచ్ఛమైనదిగా అభివర్ణిస్తుంటారు. కాని ఈ శరీరమే ఈ లోకంలో సకల జీవరాశులకు సేవ చేస్తుంది. శరీరమే లేకుంటే ఎవ్వరికీ మనం సహాయం చేయలేం; సహకరించలేము. ప్రపంచ అభ్యున్నతికి చేయూతనివ్వలేం. ఈ శరీరంలో పంచేంద్రియాలున్నాయి. వీటన్నింటి మూలకార్యాలే మనం చేసే సత్కార్యాలు, దుష్కార్యాలు. అందులోనూ మానవులు శతాయుష్కులు. అంటే వందేళ్ల పాటు జీవకోటికి ఎంతగానో వుపయోగ పడుతున్నారు. ఈ శరీరం లేకుంటే ఏ పనీ జరుగదు. ఎంతో గొప్పదైన శరీరాన్ని తుచ్ఛ మనడం భావ్యమా?

హైదరాబాద్ తూపిలి వనమాలి

ఇటుక బట్టీ యజమానులను శిక్షించాలి

పొట్ట చేత పట్టుకొని బతుకు దెరువు కోసం మెదక్ జిల్లా సంగారెడ్డి గ్రామానికి వెళ్లిన దువ్వూరు గ్రామానికి చెందిన గిరిజన కుటుంబంపై ఇటుక బట్టీ యజమానులు వెంకటేష్, శంకర్‌లు ప్రదర్శించిన దౌష్ట్యం క్రూరత్వానికి ప్రతీక. ఇటుక బట్టీలో పనిచేసే ఈ కుటుంబానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలిక ఈ కామాంధుల

తరువ 10వ పేజీలో

జిమ్మిర్తైము
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354

నెల్లూరు సంగతులు

వస్తున్నా! వస్తున్నా!! వచ్చేశా!!!

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి నెల్లూరు పర్యటనకు వచ్చినప్పుడు ప్రభుత్వాస్పత్రుల తనిఖీ పేరిట షో నిర్వహిస్తున్నారు. మంత్రి, విలేకరులకు ఆస్పత్రుల ఆకస్మిక తనిఖీ అంటారు. కాని ఈ విషయం ముందుగా ఆస్పత్రి సిబ్బందికి తెలిసి పోయి వుంటుంది. వార్డులన్నీ శుభ్రంగా పెట్టి, వార్డుబాయ్‌లు, డాక్టర్లు మంత్రి తనిఖీకి వెళ్లేసరికి యూనిఫారాలతో తళతళలాడుతుంటారు. వార్డుల్లో రోగుల చేత డాక్టర్లు బ్రహ్మాండంగా చూస్తున్నారని చిలకపలుకులు చెప్పించడం రివాజుగా మారింది. పెద్దాస్పత్రిలో పనబాక లక్ష్మి గతంలో టీబీ

ఇదీ పనబాక ఆకస్మిక తనిఖీ

మెడిసిన్ ప్రారంభించారు. కాని ఈ విధానం ద్వారా వైద్యం చేసే ఓపిక పెద్దాస్పత్రి డాక్టర్లకు లేదు. ఢిల్లీలోని ప్రతిష్టాత్మక సంస్థ ఎయిమ్స్ సంస్థ సలహాలు తీసుకొని వైద్యం చేయమంటే చెన్నైలోని అపోలో ఆస్పత్రి సలహా తీసుకొంటామంటారు. కాని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోక మూలన పెట్టినా మంత్రిగారు ఈ విషయమై ఇక్కడి డాక్టర్లను మందలించలేదు. పెద్దాస్పత్రిలో గుండెపోటుకు చికిత్స చేసే ఫిజీషియన్ లేక ఏటా మరణించే వారి సంఖ్య వందకు దాటుతున్నా ఎవరికీ చీమ కుట్టినట్లు లేదు.

కొరవ 11వ పేజీలో

బాలాజీనగర్‌లో జులాయిలు

గతంలో ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన నెల్లూరు నగరంలోని బాలాజీనగర్ ప్రాంతంలో ఈ మధ్య అసాంఘిక కార్యక్రమాలు విపరీతంగా పెరిగాయి. రౌడీ దర్బార్లు, హైటెక్ వ్యభిచారం, సింగిల్ నెంబర్లాట, దొంగతనాలు యథేచ్ఛగా జరిగిపోతుండడంతో ఈ ప్రాంతీయులు హడలి పోతున్నారు. బాలాజీనగర్‌లో మాడల్ పోలీస్‌స్టేషన్ వుంది. సిఐ, ఇద్దరు ఎస్‌ఐలు, 50 మంది కానిస్టేబుళ్లున్నారు. పరిమిత ప్రాంతం. కాని నేరాలు అదుపు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారన్న

పట్టించుకొనే వారేరి?

విమర్శ వుంది. ఈ ప్రాంతంలో రాత్రి రెండు గంటల వరకు బార్లు, బ్రాందీషాపులు నడుస్తున్నాయి. వారం రోజుల క్రిందట సింగిల్ నెంబర్లాట నిర్వహిస్తున్నాడని సిపిఎం నాయకుని కుమారుని పోలీసులు అదుపు తీసుకొని వదలి వేయడంపై దుమారం రేగింది. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే వారు సింగిల్ నెంబర్లాటతో బాగా చితికి పోయారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తామని చెప్పే సిపిఎం పార్టీకి చెందిన వారే ఈ ప్రాంతంలో సింగిల్ నెంబర్లాట నిర్వహించడం కన్నా దారుణమైన విషయం మరొకటి లేదు. వ్యభిచార గృహ నిర్వాహకులు పెద్ద పెద్ద భవంతులు అద్దెకు తీసుకొని ఇతర జిల్లాల నుంచి అమ్మాయిలను తీసుకొచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారు.

కొరవ 11వ పేజీలో



రొట్టెల పండుగను పురస్కరించుకొని నెల్లూరు చెరువు వద్ద భక్తజన సందోహం.

కోర్కెలు వేలల్లో... భక్తులు లక్షల్లో

మత సమైక్యతకు ప్రతీకగా నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ నాలుగు రోజులపాటు అత్యంత ఘనంగా జరిగింది. 10,11,12 తేదీల్లో దర్గాకు జనం పోటెత్తారు. కులం, మతం, ప్రాంతం, దేశాభిమానాలకతీతంగా ఐదు లక్షల మందికి పైగా భక్తులు తరలి వచ్చారు. హుండీలు పెట్టి దండుకోవడం మినహా అధికారులు, నాయకులు చెప్పుకోతగ్గ సౌకర్యాలేమీ ఏర్పాటు చేయక పోయినా భక్తులు బారాషహీద్ల మీద భక్తి, ప్రపత్తులతో ఇవేమీ పట్టించుకోలేదు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు పాకిస్తాన్‌నుంచి కూడా ఈ సారి భక్త జన సందోహం బారాషహీద్ దర్గాకు తరలి వచ్చింది. శాశ్వత సౌకర్యాల కల్పనకు తన వంతు సహాయమేదీ చేయక పోయినా నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి నాలుగు రోజుల పాటు ఎక్కువ సమయం దర్గా వద్ద గడిపారు. పూటకో వేషం మారుస్తూ రాజకీయులు, అధికార్ల చేత రొట్టెలు పట్టించారు. తాను పలు రొట్టెలు పట్టి వదిలారు. కేంద్రమంత్రి పనబాక లక్ష్మి దేశ ప్రజలు ఆరోగ్యంగా వుండాలని కోరుకొంటూ రొట్టె పట్టారు. మేయర్ పులిమి శైలజ, కార్పొరేషన్‌లో ప్రతిపక్ష నాయకురాలు తాళ్లపాక అనూరాధలు నగరాభివృద్ధి కాంక్షిస్తూ రొట్టెలు పట్టారు. పనిలో పనిగా మేయర్, వివేకానందరెడ్డి మంత్రి కావాలని ప్రత్యేక సృష్టి రొట్టె పట్టారు. జిల్లా కలెక్టర్ రవిచంద్ర దంపతులు సంతానం రొట్టె పట్టగా, ఎస్పీ శివధర్‌రెడ్డి దంపతులు ఆరోగ్యం, సౌభాగ్యం రొట్టెలను పట్టి వదిలారు. ఉద్యోగం, పెళ్లి, సంతానం రొట్టెలకు ఎప్పటి మాదిరిగానే డిమాండ్ వుండింది.

రొట్టెల పండుగ ఘనం, ఘనం

దర్గాకు వచ్చిన భక్తులు సేద తీరను అధికారగణం ఏర్పాటు చేసిన షామియానాలు ఏ మాత్రం చాలక, చెట్ల, పుట్టల క్రింద సేదదీరారు. తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులు చాలక మహిళలు పడిన బాధ వర్ణనాతీతం. చందనా బ్రదర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఉచిత భోజన పొట్లాల కోసం జనం ఎగబడ్డారు. ఫెస్టివల్ కమిటీ నిర్వాహకులు 'అన్నదానం' ఏర్పాటు చేయమని ఎవరైనా వదాన్యులను కలిసి కోరి వుంటే ప్రయోజనముండేది. ఎప్పటికప్పుడు దర్గా పరిసరాలు పరిశుభ్రం చేసే విషయంలో కార్పొరేషన్, శానిటేషన్ వుద్యోగులు పూర్తిగా విఫలమయ్యారు. పోలీసులు శాంతిభద్రతల విషయమై గట్టి కృషి చేసినా మహిళల హ్యాండ్ బ్యాగులు, సెల్‌ఫోన్లు పెద్ద సంఖ్యలో చోరీ అయ్యాయి. వక్ఫ్‌బోర్డు అధ్యక్ష పదవిపై మాజీ కౌన్సిలర్ బాషకు దింపుడు కళ్లెం ఆశ ఇంకా వీడినట్లు లేదు. నగరమంతా పండుగ సందర్భంగా విద్యుత్ స్తంభాలకు పండుగకు గుర్తుగా జెండాలు, ఎమ్మెల్యే బ్రదర్స్, ఆదాల ప్రభాకరరెడ్డి పేరిట స్వాగత ద్వారాలు ఏర్పాటుకు బాగా ఖర్చు చేశాడు. వివేకా దివాణంలో కొత్త వ్యక్తి ఫెస్టివల్ కమిటీ అధ్యక్షుడు జాకీర్, ఆయన సోదరి కార్పొరేటర్ జరీనా సుల్తానాలు కూడా

కొరవ 11వ పేజీలో

కేసులకు లంచాలకు లింకు

చేసిన నేరాన్ని బట్టి గాక ఇచ్చిన లంచం ఆధారంగా నెల్లూరు పోలీసులు కేసులు కట్టడం విమర్శలకు దారితీస్తుంది. హత్య, దొమ్మి, హత్యాయత్నం, అత్యాచారం కేసులు కూడా పోలీసులు లంచాలు తిని తేలికైన సెక్షన్లు నమోదు చేసి నిందితులు తప్పించుకొనేందుకు తమ వంతు సహకరిస్తున్నారు. నగరంలోని రెండవ, ఆరవ పోలీస్‌స్టేషన్ల పరిధిలో హైక్లాస్ వ్యభిచారం విపరీతంగా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. జనం ఎస్పీ లేదా స్పెషల్ బ్రాంచ్ పోలీసులకో ఈ విషయమై ఫోన్లలో సమాచారం ఇచ్చాక ఈ ప్రాంతాలకు చేరుకుంటున్న పోలీసులు

నెల్లూరు పోలీసుల మాయాజాలం

హైక్లాస్ వ్యభిచార గృహాల్లో దొరికిన వారిలో లంచమిచ్చిన వారిపై తేలికైన ఐపిసి సెక్షన్ 294 ననుసరించి కేసులు నమోదు చేస్తున్నారు. బాలాజీనగర్‌లో ఇతర జిల్లాల నుంచి యువతులను తీసుకొచ్చి వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్న వారిపై ఇటువంటి కేసులే నమోదు చేస్తుండడంతో నామమాత్రపు ఫైన్ కట్టి మరుసటి రోజు వీరు మళ్లీ వృత్తిలోకి దిగిపోతున్నారు. అదే రైలుకట్టల ప్రక్కన పాట్టకూటి కోసం వ్యభిచారం చేసే వారిపై మాత్రం పోలీసులు సెక్షన్ 3 అండ్ 4 ఎఫ్‌పిఐటి, సెక్షన్ 8ఎ నమోదు చేస్తూ

కొరవ 11వ పేజీలో

పేకాట కొంప ముంచుతోంది

నెల్లూరు నగరంలోని క్లబ్‌లలో పేకాట ఆడను అనుమతించాలని వీటి నిర్వాహకులు ఎస్పీ శివధర్‌రెడ్డిపై ఒత్తిడి చేసినట్లు తెలిసింది. ఆయన ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకొంటానని చెప్పారో లేదో క్లబ్‌లలో అప్పుడే పేకాట మొదలయ్యింది. మెక్లిస్వ్‌తో పాటు నెల్లూరు చెరువు వద్ద వుండే రెండు క్లబ్‌లలో గతంలో విపరీతంగా పేకాట ఆడేవారు. పేకాటలో లక్షల రూపాయలు హారతి కర్పూరం చేస్తున్న విషయాన్ని కొందరు మహిళలు పాత ఎస్పీ కె.శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన క్లబ్‌లలో

అడ్డుకోలేరా?


పేకాటను నిషేధించారు. ఆయన తర్వాత ఎస్పీలుగా వచ్చిన రాజేంద్రనాథ్‌రెడ్డి, శివధర్‌రెడ్డిలు ఈ పద్ధతిని కొనసాగించారు. శివధర్‌రెడ్డి మెత్తదితనాన్ని అలుసుగా తీసుకొని ఈ మధ్య పెద్ద క్లబ్‌లలో మళ్లీ పేకాట మొదలయ్యింది. సిఐ, ఎస్‌ఐ స్థాయి అధికారులకు ఈ విషయం తెలిసినా వాళ్లు పట్టించుకోవడం లేదు. ఈ వ్యవహారం కొనసాగితే మధ్యతరగతితో పాటు సంపన్న కుటుంబీకులు పలువురు వీధిన పడడం ఖాయం. నగరంలో కొంత మంది వైద్యులు, ఇంజనీర్లు, ప్రభుత్వ వుద్యోగులు, వ్యాపారస్తులు లక్షలు పెట్టి పేకాట ఆడడం అలవాటు. పేకాటతో మద్య పాన సేవనం క్లబ్‌లలో పెరగడం వాంఛనీయంకాదు. నాయకుల ఒత్తిడి, నెల మామూళ్లకో ఆశపడి గతించిన సాంప్రదాయాన్ని నెల్లూరు మళ్లీ ప్రాణ ప్రతిష్ట చేయడం పోలీసు అధికారులకు తగనుగాక తగదు.

కొత్త ఎస్పీకి బ్రేక్?

నెల్లూరు ఎస్పీగా సూర్యనారాయణ నియామకం జిల్లాలోని కొంత మంది ప్రజా ప్రతినిధులకు ఇష్టం లేనట్లు తెలిసింది. దీనిమూలంగానే ఆయన వెనువెంటనే బాధ్యతలు తీసుకోలేదని పోలీసు వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ఎస్పీ శివధర్‌రెడ్డి గుంటూరు బదలీ విషయం, కొత్త ఎస్పీ నియామకం విషయమై తమ ప్రమేయమేమీ లేకపోవడం ప్రజా ప్రతినిధులకు నచ్చడం లేదు. హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా పనిచేస్తూ నెల్లూరు ఎస్పీగా నియమించబడ్డ సూర్యనారాయణ, ఇంటెలిజెన్స్ ఐజి అరవిందరావు ఏకలవ్య శిష్యుడట. అరవిందరావు తలచుకొంటే పోలీస్ శాఖలో జరగని పని లేదని ప్రతీతి. ఎస్పీ

కొరవ 11వ పేజీలో

శుభాకాంక్షలు...



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

ఎవరు అవునన్నా... ఎవరు కాదన్నా...
సామాన్యులను అసమాన్య నాయకులు చేసిన
కింగ్ మేకర్ మీరు; మిమ్మల్ని మించిన నిఖార్సైన
కాంగ్రెస్‌వాది జిల్లాలో మరొకరు లేరు... రారు.
జన్మదినోత్సవ సందర్భంగా...
శుభాభినందనలతో...

వెందోడు సాజన్య
జడ్పీటిసి మెంబర్

బాలాయపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు

సిహెచ్.రామచంద్రయ్య
మాజీ ఎమ్మెల్సీ



వెందోడు మధుసూధనరెడ్డి
చేజర్ల వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ

జిల్లా వార్తలు

ఇదో మద్యం రాజకీయం

బుచ్చిరెడ్డిపాళెంలోని బ్రాందీషాపుల నిర్వాహకులు మద్యం రేటు పెంచి అమ్ముతున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు షాపుల ముందు రచ్చారావిడి చేయించారు. మందు బాబులను షాపుల వద్దకు తీసుకెళ్లి వీరంగం సృష్టించారు. షాపులు మూయించారు. ఇక్కడి బ్రాందీషాపులన్నీ తెలుగుదేశం నేతల అధీనంలో

బుచ్చిలో చిత్రం

వుండడంతో అధికార బలంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రచ్చ చేశారు. ఈ వ్యవహారం అల్లూరు ఎమ్మెల్యే వరకు వెళ్లింది. ఆయన సర్దుక పొమ్మని తన పార్టీ నేతలకు సలహా యిచ్చారు. అక్కడ అలా చేస్తామని తలూపిన కాంగ్రెస్ నేతల ద్వయం బుచ్చి మద్యం సిండికేట్ వద్ద భారీ నజరానా తీసుకొని వుద్యమాన్ని

కొరవ 11వ పేజీలో



పిడతావిూలూరులో జరుగుతున్న శ్రీ వెంకటలక్ష్మీ ప్రొడక్షన్స్ నెం.1 చిత్రం షూటింగ్‌లో చిన్నారి హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ కెవిరత్నంకు ఐదువేల రూపాయల విరాళాన్ని అందిస్తున్న నిర్మాత సిహెచ్‌వెంకటేశ్వర్లు. ప్రక్కన హీరో ఆదిత్యం, హీరోయిన్ తనురాయ్, గౌతమ్‌రాజు, దర్శకుడు రమణారావు, శోభారాణి వున్నారు.

లీడర్‌తో చోర్ దోస్తీ

కప్పరాళ్లతిప్పలోని దొంగలకు గతంలో పోలీసులన్నా ప్రజలన్నా భయభక్తులుండేవి. గత నాలుగైదేళ్లుగా తిప్పలోని మూడు వేల ఓట్ల కోసం అధికార కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు తెలుగుదేశం నేతలు దోస్తీ చేయడంతో వీరికి పీరు రెచ్చిపోతున్నారు. దొంగతనాలు చేసే అలవాటున్న కుటుంబీకులను గతంలో

ఇదేం సంస్కృతి?

తెలుగుదేశం నేతలు సర్పంచ్‌ని చేశారు. అనూహ్య పరిస్థితుల్లో ఆమె మరణించడంతో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం తిప్ప వాసులనే ఈ పదవిలో కూర్చోబెట్టారు. అల్లూరు ఎమ్మెల్యే విష్ణు ఎప్పుడు బోగోలు మండలంలో పర్యటించినా తిప్పలో పేరు గాంచిన హంతకులు, దొంగలు ఆయన వెనుక

కొరవ 8వ పేజీలో

పొగాకు రైతుల గోడు

పాలకుల మాటలు, ప్రభుత్వాల పనితీరు మారనంతకాలం రైతుల జీవితాల్లో వెలుగు నిండడం కష్టమనాలి. జిల్లాలో వున్న 20 మండలాల పొగాకు రైతుల జీవిత గమనాన్ని చూస్తే ఇది నిజమేననిపిస్తుంది. తమ కష్టాలు తీర్చలేదన్న

వినండి బాబు

కసితో ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన పొగాకు రైతులు 2000 సంవత్సరం వ్యవసాయ సీజన్‌లో పొగాకు పంటకు క్రాప్ హాలిడే ప్రకటించుకొని చరిత్ర సృష్టించారు. ఇంత జరిగినా కొనుగోలు, ఎగుమతి కంపెనీల కొమ్ము కాసే పాలకవర్గాలు, రైతుల

కొరవ 12వ పేజీలో

అసలు దొంగల్ని వదిలేశారా?

జొన్నవాడ దేవస్థానంలో జరిగిన కుంభకోణాలకు బాధ్యులంటూ ఏడు మంది చిన్న చిన్న వుద్యోగులపై క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేస్తూ దేవాదాయ శాఖాధికారులు తీసుకున్న నిర్ణయం విమర్శల పాలయ్యింది. దేవస్థానంలో నకిలీ టిక్కెట్లు, ప్రసాదాలు, అన్నదానం, అమ్మవారి పట్టు చీరలు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు సంబంధించి రెండున్నర కోట్ల రూపాయల మేర కుంభకోణం జరిగిందని దర్యాప్తు అధికారి నిర్ధారణకు వచ్చారు. తొమ్మిది మంది వుద్యోగులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో పాటు ఏడు మందిపై క్రిమినల్ కేసులు పెట్టారు. వీరిలో చనిపోయిన వ్యక్తి సైతం ఒకరున్నారు. వాస్తవానికి ఈ కుంభకోణాలకు దేవస్థానానికి గతంలో ధేర్మకర్తగా వ్యవహరించిన ఇద్దరితో పాటు వీరి హయాంలో పనిచేసిన ఇఓలు అసలు కారణమంటున్నారు. కాని వీరిని విచారణ సమయంలో అధికారులు ప్రక్కకు తప్పించడం వెనుక రాజకీయ, అధికార పరమైన ఒత్తిళ్లే కారణమంటున్నారు. సస్పెండ్ అయిన వుద్యోగుల్లో ఇద్దరు తిరుపతిలోని

జొన్నవాడ అవినీతిలో తిరకాసు

దేవాదాయ శాఖ ఆర్‌జెసికి నమ్మిన బంట్లు కావడంతో వీరిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు. ఈ కుంభకోణంలో పెద్ద చేపలను వదలి పిత్త పరిగలపై కేసులు నమోదు చేయడం వెనుక పెద్ద మొత్తాలు చేతులు మారినవంటున్నారు. జొన్నవాడ కామాక్షమ్మను దోచుకొన్న దొంగలను దేవాదాయ శాఖాధికారులు ఒత్తిళ్లకులోనై వదలినా అమ్మవారు మాత్రం మూడవ కన్ను తెరవకుండా వదలదు. ఇది సత్యం... ఇది నిత్యం.

దూరదర్శన్ అధికారి దుడుకుతనం

సాంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేలా తన ప్రసారాలను మెరుగైన రీతిలో అందజేస్తున్న దూరదర్శన్ కొందరు తలతిక్క అధికారుల పుణ్యాన ప్రజల్లో పలుచనై

కొరవ 8వ పేజీలో

విష్ణులంచగొండి

అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి ఆదర్శ గ్రామాల్లో పనుల మంజూరు పేరిట దండకాలు మొదలు పెట్టినట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆరోపించారు. 12తేది బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ భవన్‌లో జరి

బీద అరుపులు

గిన ఆ పార్టీ ఎస్సీ సెల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విష్ణువర్ధన్‌రెడ్డి ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేసిన గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకమునుపే వీటి కేటాయింపు పేరుతో లక్షల రూపాయలు

కొరవ 7వ పేజీలో

స్ఫూర్తి ప్రదాత మీరు...



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

రాజకీయాల్లో ఒడిదుడుకులెదురైనా
పార్టీని కన్నతల్లిలా
పూజించే తత్వం... మీ సొంతం
పార్టీ కార్యకర్తలకు
మీ బాట సదా అనుసరణీయం
ఆటు పోటు లెదురైనా
భవిష్యత్తు మీదే...

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారికి

71వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు.





వంకి పెంచలయ్య
కాంగ్రెస్ నాయకులు, నెల్లూరు

నెల్లూరు వచ్చేస్తోంది

ముఖ్యమంత్రి రాక?

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఈనెల 25తేది జిల్లాకు రానున్నారు. తద మండలం మాంబట్టు వద్ద అడిదాస్ షూ కంపెనీ, సంగం వద్ద బ్యారేజి పనులకు శంకు స్థాపనలు చేస్తారు. అధికారికంగా ఈ పర్యటనా కార్యక్రమం ఇంకా ఖరారు కాలేదు.

జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం ఎమ్మీ నేదురుమల్లి జనార్దనరెడ్డి 19తేది సాయంత్రం నుంచి 20తేది ఉదయం వరకు తిరుమలలో వుంటారు. 20తేది వాకాడు వచ్చి ఇక్కడ జరిగే జనార్దనరెడ్డి ట్రస్ట్ నేతృత్వంలో జరిగే పురస్కారోత్సవాల్లో పాల్గొని, 21తేది చెన్నై మీదుగా ఢిల్లీ వెళ్తారు.

చదువుల మంత్రి

చదువుల మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ 18 నుంచి 20తేది వరకు జిల్లాలో పర్యటిస్తారు. 18తేది వెంకటగిరి, 19తేది నెల్లూరులో జరిగే జడ్పీ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యి రాత్రికి తిరుమల వెళ్తారు. 20తేది తిరిగి వాకాడు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, 21తేది చెన్నై మీదుగా హైదరాబాద్ వెళ్తారు.

గూడూరు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

S.C.No:57/05

ముద్రా తిలక్‌బాబు... వాది

Vs

మనుబోలు సుధాకర్

To, శ్రీ మనుబోలు సుధాకర్ S/o దశరధయ్య, చావలి, చరిబిడిపాళెం గ్రామం, పెళ్లకూరు మండలం, నెల్లూరు జిల్లా... ప్రతివాది

దావా సమన్లు

పై నెంబరున వాది పై కోర్టులో మీపై దావా మొత్తము రాబట్టుకొను నిమిత్తము దావా వేసి యున్నందున పై కోర్టు వారు పై దావాను మీ నోట్ నిమిత్తము తే9.3.2006ది వాయిదా వేసి యున్నారు. ఆ రోజు పగలు ఉదయం గం॥10.30లకు, పై కోర్టు వారి ముందు మీరు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది, లేనియెడల పై కోర్టు వారు పై దావాను మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

పిట్టి కోటేశ్వరరావు, బి.కాం., బి.ఎల్.,
వాదితరపు న్యాయవాది, గూడూరు

జనార్దనరెడ్డి ట్రస్ట్ పురస్కారాలు

చదువు సంధ్యలలో మంచి ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్ షిపిలు, సమకాలీన విశిష్ట వ్యక్తుల సన్మాన కార్యక్రమం గత కొన్నేళ్లుగా నేదురుమల్లి జనార్దనరెడ్డి ట్రస్ట్ నేతృత్వంలో జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ యేడాది ఈ కార్యక్రమం 20తేది విద్యా నగర్‌లోని ఎన్‌వికెఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ ప్రాంగణంలో జరుగుతుంది. ఈ సందర్భంగా జరిగే సభకు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ పాత్తూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథిగా నటుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం విచ్చేస్తారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు డాక్టర్ కెసి రెడ్డి ఆత్మీయ అతిథిగా వస్తారు. చదువుల మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ పురస్కారాలు అందజేస్తారు. ప్రముఖ సినీ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావును ఈ సందర్భంగా సన్మానిస్తున్నారు. అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయమంటున్నారు ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ పి.వి.రమణారెడ్డి.

కోటంరెడ్డి సరికొత్త కార్యక్రమం

రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నెల్లూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో 23తేది 'ఎయిడ్స్ రోగులతో జిల్లా ప్రముఖులతో సహపంక్తి భోజనం' ఏర్పాటు చేస్తున్నారాయన. శ్రీధర్‌రెడ్డి మార్గదర్శులు కేంద్ర ఆరోగ్య మంత్రి పనబాక లక్ష్మి, నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి, కలెక్టర్ రవిచంద్రలతో పాటు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. మనసున్న వారు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఎయిడ్స్ రోగులకు తమకు తోచిన సాయం చేయవచ్చు. సహపంక్తి భోజనానికి ముంగుమూరు తోటల వద్ద వున్న ఎయిడ్స్ రోగుల ఆదరణ కేంద్రంలోని బాధితులు వస్తారు.

చెంగాళమ్మ దేవస్థానంలో రాజగోపురం

సూళ్లూరుపేట చెంగాళమ్మ దేవస్థానంలో కొత్తగా నిర్మించిన ఏడంతస్తుల రాజగోపుర కుంభాభిషేకం 19తేది జరుగుతుంది. ఆచార్య కారంచేటి పార్వతీశం చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుంది. అమ్మవారి భక్తులను ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నారు దేవస్థానం ఛేర్మన్ వేనాటి రామచంద్రారెడ్డి.

ప్రతిభా అవార్డులు ఇచ్చేదెన్నడూ?

జిల్లాలో గత ఏడాది పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు తెచ్చుకొన్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిభా అవార్డులు ఇంతవరకు ఇవ్వలేదు. ప్రతిభా అవార్డులకు దరఖాస్తు చేసుకోవడం, ఎంపికలు పూర్తయ్యాయి. కాని విద్యాశాఖాధికారులకు అవార్డులిచ్చే తీరిక లేనట్లుంది. ప్రతిభా అవార్డులు పొందిన ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు 10వేలు, మిగిలిన కులాల వారికి 5వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి, ప్రశంసాపత్రాలిస్తారు.

కారు జోన్‌లో సర్వీస్ క్యాంప్

నెల్లూరు కరెంటాఫీసు సెంటర్‌లోని కారు జోన్‌లో కార్‌వేర్ సన్ కంట్రోల్ ఫిల్మ్ కంపెనీ నేతృత్వంలో 16, 17, 18 తేదీలలో సర్వీస్ క్యాంప్ నిర్వహిస్తారు. ఈ క్యాంప్ నెల్లూరులోనే మొట్ట మొదటి సారిగా కారు ఫ్రంట్ గ్లాసుకు సన్ కంట్రోల్ ఫిల్మ్‌ను బిగిస్తారట. దీనిమూలంగా కారులోని ఉష్ణోగ్రతలో మార్పులు వస్తాయంటున్నారు. నెల్లూరీయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమంటున్నారు కారు జోన్ నిర్వాహకులు.

ప్రియురాలిని మోసం చేసిన ప్రియుని అరెస్ట్

పెళ్లి చేసుకొంటానని యువతిని నమ్మించి తల్లిని చేసి తప్పించుక తిరుగుతున్న యువకుని నెల్లూరు వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కోవూరుకు చెందిన నందిని (20), ట్రంకురోడ్డులోని దుస్తుల దుకాణంలో పనిచేస్తోంది. సైదాపురం మండలం కృష్ణారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెసల చంద్రయ్య ఇక్కడి బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేసేవాడు. వీరిద్దరి మధ్య పరిచయం ప్రేమకు దారితీసింది. పెళ్లి చేసుకొంటానని చంద్రయ్య నమ్మించడంతో నందిని సర్వస్వం అర్పించింది. గర్భం దాల్చిన నందిని ప్రసవం అయ్యాక పెళ్లి చేసుకొంటాననడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. చంద్రయ్యను 12తేది పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

ఉద్యోగి ఆత్మహత్య

నెల్లూరు పిడబ్ల్యుడి కార్యాలయంలో లస్కరుగా పనిచేసే జాకీర్‌హుస్సేన్(34), 14తేది ఆత్మకూరు బస్టాండ్ వద్ద శవమై కనిపించాడు. బాలాజీనగర్ మసీదు సెంటర్‌లో నివాసముండే జాకీర్‌హుస్సేన్ భార్యతో గొడవపడి పురుగుల మందు తాగి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.

రొట్టెల పండుగలో చందన సేవలు

రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులకు నాలుగు రోజుల పాటు నెల్లూరు చందన బ్రదర్స్ అధినేత మావూరి సత్యనారాయణ నేతృత్వంలో 20వేల మందికి ఆహార పొట్లాలు పంచారు. లక్ష మందికి మంచి నీటి ప్యాకెట్లు అందించారు. పండుగలో మాఫూరి సేవలను జిల్లా కలెక్టర్ రవిచంద్ర ప్రస్తుతించారు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కూడా తనదైన స్థాయిలో బాబా సెక్తిస్ లోపి పెట్టి నెల్లూరు సవాబులా మస్తాను చేశారు.

కొమ్మికి పితృ వియోగం

అత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య

కాదవ 7వ పేజీలో

సంగం బ్యారేజి

2వ పేజీ కాదవ

కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన శీనయ్య సాధించాడు. కోవూరు నియోజకవర్గం అయన్న దాలాకాలం గుర్తు పెట్టుకుంటుంది. అయితే ఈ మాత్రం పట్టుదల చూపి నెల్లూరు ఆనకట్ట పునర్నిర్మాణం సాధించే వారు లేకపోవడం విచారకరం. ఈ ఆనకట్ట పరిధిలోని ఎమ్మెల్యేలు ముగ్గురూ పుట్టం దులే; రాపూరు, సర్వేపల్లి ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, ఆదాల ప్రభాకరరెడ్డి మాజీ మంత్రులు; నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి రెండుసార్లు గెలిచినవాడు. పైగా వీరికి ముఖ్యమంత్రి వద్ద సాన్నిహిత్యం వుంది. జిల్లాలో తమ మాటే శాసనంగా చలామణి చేసుకుంటున్నారు. అధికారులందరినీ తమ చేతిక్రింద పెట్టుకుని వున్నారు. కానీ డెల్టా రైతాంగానికి అమ్మతోపమానమైన ఆనకట్ట పునర్ని ర్మాణం, పెన్నా డెల్టా ఆధునీకరణ పనులను ముఖ్యమంత్రిని ఒప్పించి సాధించుక రావడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. నిజానికి సంగం కంటే నెల్లూరు ఆనకట్టకే ముందు పునర్నిర్మాణం జరపవలసిన అగత్యం ఏర్పడి వుంది. శీనయ్యను చూసైనా వీరికి జ్ఞానోదయం కల్గాలని కోరుకుందాం.



ఉత్తరక్రియలు


మా తండ్రిగారైన

ఆరికట్ల బలరామయ్య గారు

తేది11.2.2006 శనివారం స్వర్గస్తులైనారు.
తేది 23.2.2006 గురువారం పెద్దకర్మ
కావలి, రామమూర్తిపేటలో (జయ ఉష స్కూలు ప్రక్కన) మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయడమైనది

కుమారులు

ఆరికట్ల సుధాకర్‌రావు, ఆరికట్ల మధుసూధనరావు
ఆరికట్ల వెంకటేశ్వర్లు



మీ నాయకత్వం శిరోధార్యం

జిల్లాలో అనాదిగా మీ నాయకత్వం
పార్టికి విజయపథం
మీ రాజకీయ మార్గం కాంగ్రెస్
కార్యకర్తలకు కీర్తితోరణం
జన్మదినోత్సవం సందర్భంగా
మీకు మహిళా కాంగ్రెస్
హృదయ పూర్వక హారతి పడుతుంది.



శ్రీమతి వీంరిక్లేపల్లి అరుణమ్మ
జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,
నెల్లూరు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు

మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

నెల్లూరు జిల్లా గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం

(రిజిష్టర్డు నెం.65/2001)

నెల్లూరు

మాతా శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధుల ఆశ్రమము

ప్రత్యేక విభాగము

ప్రారంభోత్సవ ఆహ్వానము

తేది: 19-02-2006 ఆదివారం ఉదయం 10 గం॥లకు

వేదిక: మధురా నగర్, మైపాడురోడ్డు, నెల్లూరు - 2.

మన నెల్లూరు జిల్లా గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒప్పటికే అందరి అభిమానాన్ని చూరగొన్న మాతాశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమములో ప్రత్యేక విభాగాన్ని 19.2.06 (ఆదివారం) ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా జిల్లాలోని మన గాండ్ల తెలికుల కులస్తులందరూ విచ్చేసి జయప్రదం చేసి, జిల్లాలో మన మధ్య ఉన్న ఐకమత్యాన్ని రాష్ట్ర సలహాల సుండి ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న మన కుల పెద్దలు, నాయకులకు తెలియజేసి వారి అభిమానాన్ని పొందాలని మిమ్మల్ని ఆత్మీయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.



గ్రీసు గోపాలయ్య
అధ్యక్షులు
మరియు కార్యవర్గం
నెల్లూరు జిల్లా గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం, నెల్లూరు

పోలవరం

మొదటి పేజీ కొరవ

చెప్పే మాటలకు, కట్టిన తర్వాత చెప్పే మాటలకు పొంతనే వుండడం లేదని; ఇంత విస్తీర్ణంలో భూమి, గిరిజన గూడాలు మునిగి పోకుండా ప్రత్యామ్నాయ డిజైన్ రూపొందించుకునే అవకాశం వున్నప్పుడు; ప్రభుత్వం తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నట్లు వ్యవహరించవలసిన అవసరం ఏమిటని కమ్యూనిస్టు ఆక్షేపిస్తున్నారు.

పోలవరం విషయంలో రాష్ట్రంలోని ప్రధాన పార్టీ తెలుగుదేశానికి స్పష్టత లేదు. కట్టమని చెప్తే తెలంగాణా వాసులకు కోపం; వద్దంటే రాయలసీమ వాసులకు కష్టం అన్న సంకటంలో ఏమి మాట్లాడాలో అర్థం కాక, అక్కడొక మాట ఇక్కడొక మాట మాట్లాడుతున్నారు ఆ పార్టీ నేతలు. తెలంగాణా రాష్ట్ర సమితి కూడా నిన్న మొన్నటి వరకు ఇదే ఊగిసలాటలో వుండింది. పోలవరం వల్ల తెలంగాణాకు నష్టమా, లాభమా అని తేల్చుకోలేక సతమతమౌతుండిన టిఆర్ఎస్ నేతలు, కమ్యూనిస్టుల వుధృతి చూసి, వైఎస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి ఇదేదో మంచి అస్త్రం వలె కన్పిస్తుందనే భావనతో, పోలవరం ప్రాజెక్ట్ కట్టడానికి లేదంటూ తామూ అరవడం ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మితమయ్యే ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్ ఉనికి లేదు. దీని ద్వారా అయినా తమకు ఈ జిల్లాలో కాలు ఆనించడానికి నేల దొరుకుతుందన్నది వారి తాపత్రయం. అయితే సిపిఎం పరిస్థితి వేరు. రాష్ట్రంలో వారికున్న అత్యంత బలీయమైన ప్రాంతాలలో మొట్టమొదటి వరసలో చేర్చదగిన ప్రాంతం ఇది. దాన్ని పోగొట్టుకోవడానికి వారు సిద్ధంగా లేరు. రాజశేఖరరెడ్డి ప్రభుత్వంతో తెగతెంపులు చేసుకోవడానికైనా సిద్ధపడుతున్నారు వారు. తాము ఈ రగడ పెద్దది చేస్తే, రేపటి పంచాయతీ, జిల్లా ఎన్నికలలో కాంగ్రెస్ తమతో పొత్తు పెట్టుకోక పోవచ్చు అన్న భావాన్ని కూడా వారు లెక్క చేయడం లేదు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ మద్దతుపై ఆధారపడి వ్రతుకుతున్నది కాబట్టి; ఢిల్లీ స్థాయిలో తాము ఒత్తిడి తేగలిగితే వైఎస్ నిస్సహాయంగా పోలవరం నిర్మాణాన్ని నిలిపివేయక తప్పదన్నది వారి అంచనా.

రాజకీయ ప్రయోజనాల కోసం సిపిఎం ప్రారంభించిన ఈ వుద్యమాన్ని రాజకీయ ఎత్తుగడల ద్వారానే ఎదుర్కోవడానికి సిఎం చేసిన ప్రయత్నం కొంత వరకు ఫలించింది. పోలవరంపై అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా తతిమా రాజకీయ పార్టీలను ఇరకాటంలో పెట్టి తన పక్షం లాక్కోవాలని చూస్తున్నారాయన. మొదట మొదట దాదాపుగా అన్ని పార్టీలు ప్రభుత్వాన్ని నిలదీసే రీతిలో మాట్లాడాయి. అయితే మొన్న జరిగిన మూడవ అఖిలపక్ష సమావేశంలో సిపిఎం, టిఆర్ఎస్‌లు తప్ప తతిమా వారందరూ వైఎస్ వాదనకు మద్దతు పలికారు. అందుకు కారణాలు ఏవైనప్పటికీ, మార్క్సిస్ట్‌లను ఏకాకి చేయడంలో సిఎం సఫలీకృతుడౌతున్నాడు. రేపు ఢిల్లీలో ఈ విషయంపై పంచాయతీ జరిగితే, తన వాదన నెగ్గించుకోవడానికి ఇది ఉపకరిస్తుందన్నది ఆయన అంచనా.

తన హయాంలో రాయలసీమకు నీటి కరువు తీర్చాలన్నది రాజశేఖరరెడ్డి కోరిక. రాయలసీమను కరువు కోరల నుంచి రక్షించడానికి పోలవరం మినహా వేరే మార్గాంతరం లేదు. పోలవరం ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిస్తే, కృష్ణా నీటిని రాయలసీమకు తరలించడానికి ఆ డెల్టా రైతాంగం ఒప్పుకుంటుంది. అందువల్ల ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలని తపన పడుతున్నారాయన. ఈ విషయంలో ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా సహించేది లేదని; లెక్క చేసేది లేదని తరచూ స్పష్టం చేస్తున్నాడు. అయితే ఈ క్రమంలో అమాయక గిరిజనుల జీవితాలు ధ్వంసం కావడం మాత్రం క్షమించరాని నేరం అవుతుంది. వారికున్న జీవించే హక్కును గుర్తించడం అందరి బాధ్యత. ఒక ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి వేరొక ప్రాంతాన్ని శ్మశానంగా మార్చవలసిన అవసరం లేదు.



నెల్లూరు సంఘమిత్ర విద్యాలయంలో జరిగిన సైన్స్‌ఫేర్ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు పంచుతున్న శాస్త్రవేత్త జగదీష్ ప్రక్కన విద్యాలయం కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి వున్నారు.

విష్ణు లంచగొండి

5వ పేజీ కొరవ

కమీషన్లు దండుకొంటున్నారు. నియోజక వర్గ అభివృద్ధిని మరచి ఆయన కమీషన్లు, కాంట్రాక్టు పనులు చేసుకొంటున్నాడు. తెలుగుదేశం హయాంలో గ్రామసభల్లో పెన్షన్లు మంజూరు చేస్తే ప్రస్తుతం కాంగ్రెస్ నేతల ఇళ్ల వద్ద వీటిని ఇస్తున్నారు. ముఖ్యమంత్రి మునిసిపల్ ఎన్నికల సందర్భంగా వేసిన 15 వందల కోట్ల రూపాయల విలువ చేసే పనుల శిలాఫలకాలకు దిక్కు లేకుండా పోయింది. మళ్లీ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని కల్లబొల్లి వాగ్దానాలు చేస్తున్నట్లు విమర్శించారు. మాజీ ఎమ్మీ డాక్టర్ ఉక్కాల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలోనే మహిళాభివృద్ధి జరిగిందన్నారు. తెలుగుదేశం నాయకులు బెజవాడ గోపాలరెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, నెల్లూరు ప్రభాకరరెడ్డి, ఇప్పగుంట బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

నోముల

మొదటి పేజీ కొరవ

వ్యాఖ్యలు చేయడంతో పాటు; ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల వద్ద తాను వెయ్యి కోట్ల ముడుపులు తీసుకున్నట్లు బివి రాఘవులు చేసిన ప్రకటన పట్ల నిష్టూరం వెళ్లగక్కారాయన. పాపం నరసింహయ్య పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలాగా తయారైంది. సిఎం చేసే వ్యాఖ్యలు, వ్యక్తం చేస్తున్న నిష్టూరానికి గట్టిగా బదులు చెప్పలేని పరిస్థితి. అట్లని సిఎం మాటలకు తల ఊపితే తన పార్టీలో తల వాచి పోతుంది. దానితో ఏమీ మాట్లాడలేక, ఆయన మాటలన్నీ మౌనంగా విని, మీ భావనలు మా నాయకుడు బివి రాఘవులుకు చెప్తాను అని హామీ ఇచ్చి, దేముడా అనుకుంటూ బయట పడ్డాడు ఆ స్థానం నుంచి. ఇవన్నీ వింటూ వెనుక నిలబడి వుండిన ఎమ్మెల్యేలకు నవ్వాగలేదు.

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

నాయుడు తండ్రి రామానాయుడు (92), స్వగ్రామం పుల్లసీళ్లపల్లిలో 13తేది మరణించారు. ఈయనకు భార్య, ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వీరి కుటుంబానికి మా సానుభూతి.

***

వంటేరు కోదండరామిరెడ్డి మరణం

పేరుగాంచిన కాంట్రాక్టర్, తిరుపతిలో వికెఆర్ఆర్ బస్ సర్వీసు అధిపతి వంటేరు కోదండరామిరెడ్డి (81), 8తేది మరణించారు. ఈయనకు భార్య, నలుగురు కుమారులు, కుమార్తె వున్నారు. కోదండ రామిరెడ్డి కావలి మాజీ ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డికి చిన్నాన్న, వీరి కుటుంబానికి మా సానుభూతి.



జన్మదిన శుభాకాంక్షలు

అనునిత్యం ప్రజా సేవకే అంకితమైన మనసున్న మంచి మనిషి
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మా నైవం, మా పెద్దయన

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారికి

71వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

భగవంతుడు వారికి ఆయురారోగ్యాలతో
నిండు నూరేళ్లు ప్రసాదించాలని కోరుకుంటూ...





తుంగా దయాకర్‌రెడ్డి
కాంగ్రెస్ నాయకులు



తుంగా ఇందూధర్‌రెడ్డి
యువజన కాంగ్రెస్ నాయకులు



తుంగా గిరిధర్‌రెడ్డి
యువజన కాంగ్రెస్ నాయకులు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

దేవాలయ 'దూషిత' గృహాలు!

పి.ప్రమీలమ్మ నాయుడుపేట

* దేవాలయంకు పశ్చిమాన మా యిల్లు వుంది. అల్లు వుంచవచ్చా?

దేవాలయానికి గృహం ఏ దిక్కునా వున్నా గోపురం నీడ యింటిపై పడకూడదు. అది 'దూషిత గృహం' అవుతుంది ఎక్కిరాదు.

పి.కౌండిన్యాదేవి నాయుడుపేట

* దేవాలయం చుట్టుప్రక్కల నాలుగు దిక్కుల్లోని ఇళ్ల ప్రభావాలేవి?

దేవాలయానికి ఈశాన్యం ధనం, వాయువ్యం మానసిక శాంతి, నైరుతి ఆరోగ్యం, ఆగ్నేయం స్త్రీ, ఉద్యోగ ఫలం అనుగ్రహం వుంటుంది.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 5532337

4వ వీధి, గాయత్రినగర్

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

డి.శంకరనారాయణ విజయవాడ

* వీధుల నాలుగు ఉత్తరం వైపు యిల్లుంది! వాస్తు దోషమా?

మీ యింటికి తూర్పు ఆగ్నేయం, ఉత్తర వాయువ్యం, దక్షిణ నైరుతి, పశ్చిమ నైరుతి వీధులున్నాయి. ఇల్లు కలిసిరాదు.



ముంగమూరు తోటల వద్ద నున్న ఎయిడ్స్ రోగుల కేంద్రంలోని బాధితుల మంచి చెడ్డలను అడిగి తెలుసుకొంటున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య సదుపాయాల సంస్థ డైరెక్టర్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పంచాయతీ రాజ్ సెల్ కన్వీనర్ మందా బాజ్జీ

ఎన్.శ్రీమన్నారాయణ హైదరాబాద్

* విద్యా సంస్థ నిర్మాణం జరిగి నాలుగేళ్లయింది. పిల్లల చేరిక, విద్యా ఫలితాలు అంతంత మాత్రం గానే వున్నాయి.

మీ ప్లాను, ఫొటో వ్యూలు పరిశీలించాక నిర్మాణంలో వాస్తు దోషాలు, బయట వీధిపోట్లు కనిపించాయి. అవన్నీ దిద్దుకొంటేనే మీకు మనుగడ.

వి.దాక్షాయణి సికిందరాబాద్

* ఇంట్లో తెల్లగన్నేరు ఏ స్థానంలో, ఏ దిక్కులో వుండాలి?

తెల్లగన్నేరు' దుష్టశక్తికి ఆవాసం. ఇంట్లో అది ఏ స్థానంలో వున్నా దోషమే!

జాగునేరైతు

వీరతోట, నెల్లూరు - 524 001

చందా

సంవత్సరానికి రూ.150లు

విదేశాలకు రూ.850లు

చందా మనియార్డర్ ద్వారా మాత్రమే పంపండి. చిక్కులు తీర్చబడవు.

చోర్ దోస్తీ

5వ పేజీ కొరవ

తిరుగుతున్నారు. ఇటీవల జరిగిన ఆదర్శ గ్రామ సభల్లోనూ ఈ చోద్యం చూసి అధికారులు అవాక్కయ్యారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వీధి రవిచంద్ర, ఆయన సోదరుడు మస్తానరావు పర్యటనలలో సైతం హంతకులు, దొంగలను చూసి బోగోలు మండల ప్రజలు విస్తుపోతున్నారు. కొండవీటి సింహంగా ఈ ప్రాంత దొంగలచే పిలవబడి అనూహ్య పరిస్థితుల్లో మరణించిన ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు, ఇప్పటి ఉదయగిరి సిఐ వెంకటేశ్వర్లు తిప్ప ఎస్ఐలుగా వనిచేసిన కాలంలో దొంగలకు పోలీసులంటే భయముండేది. ఇప్పుడున్న పోలీసులు వీరిచ్చే కానుకలు, నెల మామూళ్లకు గులాములు కావడంతో దొంగలు వీరిని లెక్కచేసే పరిస్థితి లేదు. తిప్పలో అనాధిగా దొంగతనాల వృత్తికి అలవాటు పడిన వారిలో మార్పుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టినా బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ఇటీవల పక్క జిల్లాకు చెందిన పిల్లవాడొకడు దొంగతనంలో శిక్షణ పొందడం కోసం ఇక్కడకు వచ్చినట్లు పోలీసులకు దొరికి వారి సమక్షంలో ప్రకటించడం తిప్పలోని వాస్తవ పరిస్థితులను తేటతెల్లం చేస్తున్నాయి. రాజకీయ పార్టీల వారు దొంగలతో భుజం భుజం కలిపి తిరగడం మానడంతో పాటు, పోలీసులు తాము ఖాకీ దుస్తులు వేసుకొని వున్నామన్న స్పృహలోకి వస్తే తప్ప బోగోలులో గందరగోళాలు ఆగవు. తిప్ప కేంద్రంగా ఇప్పటికే జరిగిన పలు సంఘ విద్రోహ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు మేలుకొని కఠినమైన చర్యలు తీసుకొంటే తప్ప సమాజంలో గౌరవంగా బతకాలన్న ఈ తరం తిప్ప వాసుల జీవితాల్లో మార్పు రాదు.

పోలీసు స్థలం పాఠశాలకివ్వాలి

1884లో బ్రిటిష్ దొరలు ఆత్మకూరు ఫిర్కాలోని దిసి పల్లెలో నెలకొల్పిన పోలీస్‌స్టేషన్ 115 ఏళ్ల పాటు సేవలందించింది. మండల వ్యవస్థ ఏర్పాటులో మర్రిపాడు మండల కేంద్రానికి అధికారులు ఈ పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. ఆరేళ్లుగా శిథిలావస్థలో వున్న పోలీస్‌స్టేషన్ భవనంతో పాటు, పోలీస్ క్వార్టర్లను గ్రామ పంచాయతీ వారు కూల్చి, కలవను పోలీసు శాఖకు అప్పగించారు. దీని పక్క గ్రామ సరిహద్దులోని వాలుగు ఎకరాల విస్తీర్ణంలో వున్న పోలీస్‌స్టేషన్ స్థలం ఇటీవల అన్యాక్రాంతమవుతూంది. ఎవరి ఇష్టానుసారం వారు దీన్ని వినియోగించుకొంటున్నారు. ఈ స్థలాన్ని ఆనుకొని ప్రాథమికోన్నత పాఠశాల వున్నా ఆటస్థలం లేక విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్‌స్టేషన్ స్థలమనే దానికి గుర్తుగా చుట్టూ సర్వేరాళ్లతో పాటు మద్రాసు పోలీస్ అనే అక్షరాలు చెక్కిన రాళ్లు ఇవ్వటికీ కనిపిస్తున్నాయి. ఈ పోలీస్‌స్టేషన్ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర పాలకులు ఏర్పాటు చేశారని స్థానికులు చెబుతున్నారు. పోలీసు శాఖ, ఆర్‌అండ్‌బి వారు సంయుక్తంగా తమ స్థలాన్ని సర్వే చేసి పాఠశాల ఆట స్థలానికి లేదా ఇతర ప్రజావసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాల్సి వుంది.

నత్తనడకన రోడ్డు నిర్మాణ పనులు

కప్పరాళ్లతిప్ప నుంచి చెంచులక్ష్మీపురం వరకు 30 లక్షలు వెచ్చించి నిర్మింప తలపెట్టిన రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణాన్ని ఐదు నెలల క్రితం ప్రారంభించారు. ఇబ్రహింపేటలోని పంచరత్న హాలు నుంచి బోగోలుకు వచ్చే మార్గంలోని బోరింగ్ సెంటర్ వరకు కొద్దిమేర, బోగోలులోని వెల్డింగ్ షాపుల వద్ద కంకర, గ్రావెల్ తోసి కొంతమేర పనిచేశారు. ఎరమట్టి ఎక్కువగా వున్న గ్రావెల్ తోలడం మూలంగా లేస్తున్న దుమ్ముకు ఈ ప్రాంతీయులకు ఊపిరాడడం లేదు. రోడ్డు పనిలో క్యూరింగ్ కూడా చేపట్టడం లేదు. మార్చి నెలలో కొండబిట్రగుంట తిరునాళ్లు జరగబోతున్నాయి. ఈలోపు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకుంటే ప్రజలు బాగా ఇబ్బంది పడతారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డు పనిని త్వరితగతిన చేపట్టాల్సి వుంది.

అసలు దొంగల్ని

5వ పేజీ కొరవ

పోతున్నది. ఉదయగిరి నుంచి రాజకీయ జీవితం మొదలు పెట్టి జాతీయ స్థాయికి ఎదిగిన వెంకయ్య నాయుడు ఈ ప్రాంతంపై వున్న మమకారంతో తన పలుకుబడి ఉపయోగించి ఉదయగిరి, మర్రిపాడు, దుత్తలూరు కొండ ప్రాంత ప్రజల కోసం ప్రసార భారతి ఆధీనంలో టవర్లు పెట్టించారు. వీటివల్ల కేబుల్ కనెక్షన్ నిమిత్తం లేకుండా అతి సామాన్యులు కూడా దూరదర్శన్ ప్రసారాలు అందుకోగలిగారు. అయితే ఒకటిన్నర నెల కాలంగా మర్రిపాడు టవర్ సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో ఉదయగిరిలో వున్న ప్రసార భారతి అధికారులకు ఇక్కడి ప్రజలు ఫిర్యాదు చేశారు. వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఫోన్‌ల ద్వారా విజ్ఞప్తి చేయబూనారు. అయితే అక్కడున్న సుబ్బరాజు అనే అధికారి ప్రజలపై గయ్‌మని పైన బడుతున్నారు. భగవంతుడు దిగివచ్చినా తన పనితీరు మారదని ఈ అధికారి కుండ బ్రద్దలు కొట్టినట్లు చెబుతున్నాడు. ఎవరికి చెప్పుకుంటారో, ఏం చేసుకుంటారో చేసుకోండంటూ రాజకీయ నాయకుల వలె సవాల్ చేయడం ఆయన మితిమీరిన పోకడలకు పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రసార భారతి అధికారులు ఈ అధికారిని అదుపు చేస్తే బాగుంటుంది.



రొట్టెల పండుగ సందర్భంగా నెల్లూరు బారా షహీద్ దర్గా పట్ట చందనా బ్రదర్స్ నేతృత్వంలో ఆహోర మోట్లాలు పంపిణీ చేస్తున్న రాజీ యూత్స్ అధినేత మోపూరు పెంచలయ్య బృందం.

'కృష్ణాపట్నం' ముద్దుబిడ్డ శ్రీనాథుడు!

కమలనాభామాత్యుడు 'కృష్ణాపట్నం' అధీశుడుగా వున్నప్పుడు అక్కడే క్రీ.శ. 1365-75 మధ్య ప్రాంతంలో కవిసార్వభౌముడు శ్రీనాథుడు జన్మించాడు. మారనామాత్యుడు శ్రీనాథుడి తండ్రి, భీమాంబిక తల్లి. శ్రీనాథుడు 'శివభక్తుడు' ఈయన పూజించిన శివాలయం ఇప్పటికీ కృష్ణాపట్నంలో వుంది.

శ్రీనాథుడు చిన్ననాటి మిత్రుడు అవచితిప్పయశెట్టి. ఇతను సింహపురి వర్తక శ్రేష్ఠుడైన అవచి సావాటి శెట్టికి మనుమడు. అవచి దేవయశెట్టికి కుమారుడు. అవచిశెట్టి వారి కుటుంబం విదేశాల్లో సుగంధ వ్యాపారం చేసేది. అందువల్ల వారు కాంజీవరంలో (కంచి) స్థిరపడ్డారు. తిప్పయశెట్టి శ్రీకాళహస్తిలో పాతాళ వినాయక ఆలయాన్ని, శ్రీశైలంలో సోపాన పంక్తిని నిర్మించిన శివభక్తుడు. అంచేత కంచికి పిలిపించుకొని 'ఆగమ శాస్త్ర నిధివి, తత్వార్థ ఖనివి, బాలసఖుడవు శైవప్రబంధ మొకటి అంకితముగ' యివ్వమని తాంబూల మిచ్చి మరీ 'హరి విలాసాన్ని' రాయించుకున్నాడు.

శ్రీనాథుడు కవి మాత్రమే కాదు. నెల్లూరు నెఱజాణత్వాన్ని రాజకీయ పరంగా కూడా చూపించాడు. కొండవీడు రాజుల్ని శ్రీనాథుడు ఆశ్రయించాడు. కొండవీటికీ, రాజమండ్రికీ మధ్య విరోధం వుండేది. అంచేత శ్రీనాథుడు తన మిత్రుడైన అవచి తిప్పయశెట్టి ద్వారా విజయనగరం ప్రౌఢదేవరాయల ప్రాపకం సంపాదించి రాజమండ్రి రాజులకు రాయల సహాయం అందకుండా చేశాడు. ఈ సందర్భంలోనే రాయల్ని మెప్పించి, గౌడ డిండిమ భట్టును ఓడించి సువర్ణాభిషేకం చేయించుకున్నాడు కూడా! ఇది జరిగింది క్రీ.శ. 1422-1446 మధ్య. అంతకు క్రితం శ్రీనాథుడు నెల్లూరు సీమ కందుకూరు పరగణాలకు చెందిన 'పైడిపాడు' పాలకుడు పంటా మైలారరెడ్డిని ఆశ్రయించాడు. ఈ పంట వంశస్థుల జన్మస్థలం నెల్లూరు సీమలోని బుచ్చి, కోవూరు, గండవరం ప్రాంతాలే! వీరిక్కడి నుంచే రాష్ట్రమంతటా వ్యాపించారు.

క్రీ.శ. 1429లో కొందరు బ్రాహ్మణులకు ప్రౌఢదేవరాయల చేత భూరి దానాలు శ్రీనాథుడు యిప్పించాడు. ఈ ఘటనలో పంట మైలారరెడ్డి పాత్ర చాలా వుంది.

ఇంతకు క్రితం అంటే క్రీ.శ. 1423 ప్రాంతాల్లో నెల్లూరు సీమ పొదిలి తాలూకా శాసనంలో శ్రీనాథుడు ఆశ్రయించిన మరో రాజు తెలుగు రాయని ప్రస్తావన వుంది. ఇతని పేరున నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో 'తెలుగురాయపురం' ఇప్పటికీ వుంది.

శ్రీనాథుడు కొండవీటి రెడ్డి పరిచయం వల్ల అక్కడి స్థితిమంతుడైన దగ్గుపల్లి తిప్పన కుమార్తెను వివాహం చేసుకున్నాడు. శ్రీనాథుడికి ఈమె వల్ల ఒక కుమార్తె జన్మించింది. ఆమెను శ్రీనాథుడు తిరిగి కొండవీటిలో స్థితిమంతులైన వారికే యిచ్చి వివాహం చేశాడు.

ఈమె సోదరులు దగ్గుపల్లి దుగ్గన, పోతనలు. దుగ్గన్న శ్రీనాథుడి శిష్యుడై 'వానికేతోపాఖ్యాయనం' కావ్యాన్ని రాశాడు. పోతన, శ్రీనాథుడి వెన్నంటి వుండేవాడు. అందువల్లే తరువాతి కాలంలో ఈ పోతనే, బమ్మెర పోతన అనుకొని చరిత్రకారులు ఇద్దరి మధ్య సంబంధాన్ని ప్రచారం చేశారు.

కొండవీడు పెదకోమటి అస్థానంలో, పంట మైలారరెడ్డి, తెలుగురాయలు, ప్రౌఢ దేవరాయల అస్థానాల్లో 'సిరినాథుడు'గా వెలిగిన శ్రీనాథుడు చివరి రోజుల్లో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు.

కృష్ణాజిల్లా కృష్ణానదీ తీరంలో చివరి దశలో 'బొడ్డుపల్లె' అనే గ్రామంలో స్థిరపడి, ఏడు వందల టంకాలు 'ఒడ్డె రాజు'లకు చెల్లించలేక జైలు పాలయ్యాడు.

తిక్కన పీఠం

పాయసం సుబ్రహ్మణ్య మహర్షి

అప్పటి ఒరిస్సా పాలకుడు కపిలేశ్వర గజపతి, స్థానిక పాలకుడు 'గాడదేవుడు' మహాక్రూరుడితడు. శ్రీనాథుడి చివరి ఊపిరి జైల్లోనే పోయింది. ఎంతటి వాడికి ఎంతటి దుస్థితో చూడండి. చివరికి ధనవంతులైన కొండవీటి బంధువులేమయ్యారు. శిష్యులై వెన్నంటి నడిచిన దుగ్గన, పోతన లేమయ్యారు. అప్పటికి దుగ్గన రాజాశ్రితుడు కూడా మరి? కొండవీటి ఆస్థానంలో విద్యాధికారిగా వున్నప్పుడు శ్రీనాథుడి చేత అగ్రహారాదిదానాలు పొందిన వారేమయ్యారు?

ఏడు వందల రాగి టంకాలు కట్టి ఎవరైనా, ఎందుకు విడిపించలేక పోయారు. ఇవన్నీ మనల్ని కలవరపెట్టే ప్రశ్నలు. చరిత్రకు మాత్రమే తెలిసిన నిజాలు! ఏది ఏమైనా దాదాపు 18 మహాకావ్యాలు రాసిన శ్రీనాథుని వంటి కవులు చరిత్రలోనే లేరు. ఆంధ్ర గారంటారు సమగ్రాంధ్ర సాహిత్యంలో "శ్రీనాథుడు కొండవీడు, రాజమండ్రి, విజయనగరం తిరిగినా, అక్కడ ఎన్నాళ్లుండినా అతని 'నెల్లూరి' యాస పోలేదు" అంటారు.

ఆయన కావ్యాల్లో నెల్లూరు పలుకుబళ్లు అనేకం కనిపిస్తాయి. ఆ మహాత్ముడు నెల్లూరు సీమలో పుట్టి ఈ మట్టిని పునీతం చేశాడు. ఈ నేలకు ఎనలేని కీర్తి, ప్రతిష్టల్ని తెచ్చాడు!

సినిమా

డబ్బు కోసమే సిగ్గు త్యాగం

కరీనా కపూర్ ఈ మధ్య అందాల ఆరబోతలో మోత మోయిస్తుంది. రోజూ టీవీలో, పత్రికల్లో చూస్తున్న లక్స్ చాక్లెట్ యాడ్ మాదలగా ఒళ్లంతా చాక్లెట్ పూసుకొని భోజలిచ్చిన కరీనా ఆ యాడ్‌లో నటించినందుకు తానేమీ సిగ్గు పడటం లేదని చెప్పింది. అలా ఎందుకు చెయ్యవలసి వచ్చిందంటే, డబ్బు కోసమే అలా చేశానంది. లక్స్ కంపెనీ నుంచి మంచి ఆఫర్ వచ్చింది. ఒక్కసారి అంత మొత్తంలో డబ్బు వస్తున్నదంటే ఆ ఆఫర్‌ను

కరీనా కపూర్

వదులుకోవడం తప్పే అనిపించింది. అందులో ఈ ప్రకటనలో అశ్లీలమేమీ లేదంది. ఇంకో అడుగు ముందుకు వేసి, హాలీవుడ్ తారలు కొన్ని ప్రచారాలకు నగ్నంగా, మరి కొన్నింటికి ముప్పాతిక నగ్నంగా చేస్తుంటారు. వాళ్లతో పోల్చుకుంటే తాను చేసిన దాంట్లో గ్లామరే తప్ప వల్గారిటీ లేదంటున్నది.



'పెళ్లంటోయ్ శ్రీవారు'లో శ్రీకాంత్, స్నేహ

పెళ్లికి ముందే! ఓకే!! ఓకే!!!

పెళ్లికి ముందు సెక్స్ విషయమై అందాల నటి కుష్బూ మాట్లాడి పీకల్లోతు కష్టాల్లో ఇరుక్కొన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే పలువురు బాలీవుడ్ హీరోయిన్లు వివాహ బంధానికి ముందే సెక్స్ కోరుకోవడం తప్పు కాదంటున్నారు. బాలీవుడ్‌లో హాట్‌బేబి నేహాధూపియా ఈ విషయమై మాట్లాడుతూ నా దృష్టిలో కన్యత్వం అనేది వ్యక్తిత్వానికి ప్రాతిపదిక కాదు. మానవీయ విలువలు అంటూ మాట్లాడుకునే మాటల్లో అర్థం లేదు. ఎవరి వ్యక్తిగత జీవితం ఇష్టాయిష్టాలు వారివి. ఏది మంచీ ఏది చెడూ అనేది ఎవరికి వాళ్లు చూసుకోవాల్సిందే గానీ, సమాజానికి భయపడాల్సిన అవసరం లేదంటుంది. జైచిరంజీవ ఫేం సమీరారెడ్డి అయితే ఎవరి ప్రేమలోనైనా పడితే అతడికే సర్వం అర్పించుకోవాలని వుంటుంది. మనసా వాచా కర్మణా అతనితోనే జీవితం అనిపిస్తుంది. అటువంటప్పుడు అతనితో సెక్స్‌లో పాల్గొంటే వచ్చే తిప్పలేమిటో నాకర్థం కావడం లేదు. పెళ్లికి ముందే సెక్స్ అదేదో వినకూడని మాట, భరింప రాని విషయమూ కాదంటుంది. కరీనా కపూర్ కూడా సమీరారెడ్డి అభిప్రాయం తోనే ఏకీభవిస్తుంది. జీవితంలో ఇద్దరు వ్యక్తులు స్థిరపడాలన్న నిర్ణయానికి వచ్చి పుడు పెళ్లికి ముందే సెక్స్'లో పాల్గొనటం ఏ విధంగానూ తప్పు కాదంటుంది.

సిగ్గు విడిచిన తారల అభిప్రాయాలు

నేను నేనే!

అద్భుత సౌందర్యరాశి ప్రియాంక చోప్రాకు ఆత్మవిశ్వాసం మెండు. నేను ఎవరితోనైనా పారదర్శకంగానే వు బాను. పైకి ఒకటి లోపల మరొకటి మాట్లాడడం తెలియదు. నా కళ్లు చూడండి. నాలోని భావాన్ని స్పష్టంగా వ్యక్తీకరిస్తుంటాయి. నేనేంటో నా కళ్లు చూసి చదివేయవచ్చు. చాలామంది నిండైన పెదాలు, ఆకర్షణీయమైన కాళ్లు, లోతైన నాభి కల్గి వుంటానని హాలీవుడ్ తార మెగ్‌రేయున్‌తో పోలుస్తుంటారు. నేను ఎవరిలాగా వుండను. నేను నేనే. నేను నేనుగా వుండటానికే ఇష్టపడతాను. 17 ఏళ్లకే మిస్ ఇండియా టైటిల్ సాధించాను. అదే యేడు ప్రేమలో పడ్డాడని అందుకే ఈ సంవత్సరాన్ని తన జీవితంలో మరచిపోనంది.

గ్లామర్‌కు పనికిరాను

ఎస్ఎస్ మ్యూజిక్ ఛానల్‌లో వ్యాఖ్యాత శ్రియారెడ్డి గతంలో అప్పుడప్పుడు చిత్రంలో నటించింది. ఈ సినిమా అంతగా ఆడకపోయినా శ్రియారెడ్డిలోని విలక్షణత్వం, ఆకర్షణతో గుణ్ణం గంగరాజు తీస్తున్న 'అమ్మ చెప్పింది' చిత్రంలో అవకాశం దక్కింది. షూటింగ్ గ్యాప్‌లో శ్రియారెడ్డిని కలవగా గ్లామర్ పాత్రలకు నేను పనికిరాను. సాదాసీదాగా కనిపించే పాత్రలంటే ఇష్టం. అమ్మ చెప్పింది చిత్రంలో నాది ఇలాంటి పాత్రే. స్క్రిప్ట్, గంగరాజు ప్రతిభా సామర్థ్యాలు నచ్చి 'అమ్మ చెప్పింది'

తొరవ 11వ పేజీలో

శృంగారం రస రమ్యం

బాలీవుడ్‌లో అగ్ర దర్శకుడు మహేష్‌భట్ కుమార్తె, బడి, ప్రస్తుతం నిర్మాతగా మారిన పూజాభట్ 'అకేలాపన్' సినిమా నిర్మాణ పనుల్లో వుంది. ఈ సినిమా కథకు స్ఫూర్తి ఇటీవల మరణించిన నిర్మలితరం గ్లామర్ తార పర్వీన్‌బాబి. ఈ చిత్రం షూటింగ్ గ్యాప్‌లో పూజాభట్ పిల్చాపాటీగా పలు సంగతులు చెప్పింది. వయోజనుల కోసమే నేను 'జిస్మ్' సినిమాను డిజైన్ చేశాను. అది టీనేజర్లకు వుద్దేశించింది కాదు. ఈ సినిమాతోనే

పూజాభట్

దేశంలో తొలి అడల్ట్ లవ్ స్టోరీ చిత్రం వచ్చిందని చెప్పొద్దు. తమన్నా, జిస్మ్, దుష్మన్, సుర్ సినిమాలు సెక్స్ చిత్రాలు కావు. అయినా మనుషుల మనసుల్లోని భావోద్రేకాలు బయటకు చెప్పడం తప్పా? నేను ఏ వ్యక్తి ఆకర్షణలో పడినా, అతనితో

తొరవ 11వ పేజీలో

అందం కోసమే రుద్దుడు

ఇటీవల ప్రేమ వ్యవహారాలతో వార్తల్లో నెక్కిన స్నేహ ఇప్పుడు మానసిక విశ్రాంతి పొంది కొత్త అందాలతో ముందుకు రాను ప్రయత్నాలు చేస్తుంది. దీనికోసం కేరళలో ప్రసిద్ధి చెందిన ఖైరళి సాంప్రదాయ చికిత్స తీసుకొంటున్నది. సహజ తైలాలతో బాడీ మసాజ్ చేయించుకొంటూ యోగాథెరపీ చేస్తుంది. అయితే వీటి కోసమే స్నేహ కేరళ యాత్ర తలపెట్టలేదు. మమ్ముట్టి సరసన ప్రజాపతి చిత్రంలో నటించను వెళ్లింది. పనిలో పనిగా మసాజ్

స్నేహా

లలో మునిగి తేలుతుంది. మళయాళ సినిమాల్లో స్నేహ పారితోషికం 20 లక్షలు. తెలుగులో ఆమె నటిస్తున్న శ్రీరామదాసు విజయవంతమైతే పారితోషికం పెంచాలన్న ఆలోచనలో వుంది.

త్రిష పొగరుబోతుతనం!

అందాల నటి త్రిషపై ఎన్నో వివాదాస్పద ప్రచారాలు జరుగుతున్నా ఆమె తెలుగు, తమిళం, మళయాళ చిత్రాల్లో బిజీగానే వుంది. అగ్రహీరోల సరసన మాత్రమే నటిస్తున్న త్రిష తన పారితోషికాన్ని కోటి రూపాయలకు పెంచేసింది. అయినా త్రిషకు డిమాండ్ తగ్గలేదు. చిరంజీవి తాజాగా నటిస్తున్న 'స్టాలిన్' చిత్రంలో త్రిషను హీరోయిన్‌గా తీసుకొన్నారు. అయితే స్టాలిన్ మాతృక యథాతథంగా తియ్యటం ఇష్టపడని చిరంజీవి ఆ స్క్రిప్ట్ మార్పులు చేస్తున్నారు. స్టోరీ డిస్కషన్ సమయంలో మరో రెండు సందర్భాలలో చిరంజీవి, త్రిషకు కబురు చెయ్యగా రాలేదని తెలిసింది. ఫోన్ కోసం ట్రై చేయగా ఫోన్‌లో కూడా దొరకలేదట. ఒక అగ్ర హీరోని కేర్ చెయ్యక పోవడం దర్శకుడికి, చిరంజీవికి తీవ్ర కోపం తెప్పించింది. ఒక హీరోయిన్ అగ్ర హీరోని కేర్ చెయ్యక పోవడం చాలా అరుదైన విషయం. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇటువంటి సంస్కృతి ఇప్పటి వరకు లేదు. త్రిష ఇదే వైఖరిని ప్రదర్శిస్తూ పోతే స్టాలిన్ చిత్రంలో హీరోయిన్ మారొచ్చుంటున్నారు.

విష్ణమంటే నేను రెడీ

బాలీవుడ్‌లో ఇంకొక హాట్‌బేబి బయల్దేరింది. తనే మౌసమి గోగయ్. వీడియో ఆల్బమ్స్‌లో ఇప్పటికే హాట్ హాట్ ప్రదర్శనలు ఇచ్చిన మౌసమి హిందీలోనే కాక ఏ భారతీయ భాషా చిత్రాల్లో నటించడానికైనా రెడీ అంటున్నది. అందాల ఆరబోతే సినిమా మంత్రంగా లేకపోతే మా మొహం ఎవరు చూస్తారు? అని నిర్మొహమాటంగా చెప్పే మౌసమి తనకు సౌందర్య కాంక్ష ఎక్కువని 11 సంవత్సరాల వయసు నుంచే లిప్‌స్టిక్ వేసుకోవడం, అం

మౌసమి

దంగా అలంకరించుకోవడం ప్రారంభించానంది. తను పూర్తిగా మెటీరియలిస్టునని ఎవరినీ నమ్మనని తెగేసి చెబుతుంది. ఈ రోజుల్లో అలా వుంటేనే బతకగలనంటుంది.

ఇలియానా ఫీవర్


ఇటీవల విడుదలైన దేవదాసు చిత్రంలో హీరోయిన్ ఇలియానా బిజీ అయ్యింది. ఈ చిత్రంలో ఇలియానాను చూసిన కుర్ర దర్శకులు అవకాశాలు ఇవ్వడానికి 'క్యూ'లు కడుతున్నారు. ఫెయిర్ అండ్ లవ్‌లీ, ఇమామీ యాడ్స్‌కు మాదల్‌గా చేసిన ఇలియానా ఇంటర్ చదువుతూ వైవిఎస్ చౌదరి ఆఫర్‌తో దేవదాసులో నటించింది. ఈమె చక్కని శరీర సౌష్టవ అందాలతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్, మహేష్ బాబు సరసన పోకిరి చిత్రంలో ఛాన్స్ ఇచ్చిందే తరువాయి రెండేళ్లపాటు ఇలియానా డైరీ నిండిపోయింది. తెలుగు చిత్రాల్లో తగిన గుర్తింపు తెచ్చుకొంటానని, హీరో పక్కన గంతులు వేసే పాత్రలే గాక టాలెంట్ కనపరిచే చిత్రాలకు ప్రాముఖ్యం ఇస్తానంటుంది. ఆదిలో అందరు హీరోయిన్లూ చెప్పే కబుర్లేగా ఇవి?

నా ప్రేమంతా జాన్ అబ్రహాంకే!

దేశంలోనే సూపర్ మేల్ మాడల్‌గా గుర్తింపు పొందిన

తొరవ 11వ పేజీలో

మీ జన్మదినం మాకు పర్వదినం



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు

ప్రజాభ్యుదయ పథంలో అలుపెరగని బాటసారి
రాజకీయ సమరాంగణాన భీష్ముడంతటి వారు
జన సమస్యా పరిష్కారంలో విశ్రాంతి కోరని జనహితులు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారికి

71వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

S.S. డీలక్స్ ప్రిక్యూర్డ్ ప్రాసెస్
బైపాసురోడ్డు, గూడూరు, చిల్లకూరు - 524 412
ఫోన్: 08624 - 202025



కె.మధు
మేనేజింగ్ పార్టనర్

వారఫలాలు

తేది 18-2-2006 నుంచి 24-2-2006 వరకు మీనంలో రాహువు; వృషభంలో కుజుడు; కర్కాటకంలో శని; కన్యలో కేతువు; తులలో గురువు; ధనుస్సులో శుక్రుడు; కుంభంలో రవి, బుధులు; తుల, ధనుస్సు, వృశ్చిక రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆర్థిక స్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. కుటుంబ సభ్యులను గురించిన ఆందోళన కొంత వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి అవకాశాలుంటాయి. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. కుటుంబ సభ్యుల సహకారంతో కొత్త పనులు ప్రారంభిస్తారు. ఆరోగ్యం సరిగా వుండక బాధ పడతారు. ఉద్యోగం కొరకు ప్రయత్నాలు, వివాహ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది. బాకీలు వసూలవుతాయి. షేర్లు, క్రయ విక్రయాలలో లాభాలుంటాయి. శుభ కార్యాలలో పాల్గొంటారు.

వృషభం

(కృత్తిక 2,3,4పాదాలు, రోహిణి, మృగశీర్ష 1, 2 పాదాలు)

వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం పెరుగుతుంది. శుభ కార్యాలలో పాల్గొని ఖర్చులు పెడతారు. అనుకున్న పనులు నిదానంగా జరుగుతున్నా మంచి ప్రయోజనాలు పొందుతారు. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగులకు పని ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. ప్రభుత్వ మూలక సహాయం పొందుతారు. ఎదురు చూస్తున్న అవకాశాలు అందుతాయి. ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం, ప్రయాణాలు చేయక తప్పదు. వాహన ఖర్చులు, ఇంటి, వస్తు రిపేర్లుంటాయి. విద్యార్థులు కొంత కష్టపడాలి. రావలసిన బాకీలు నిలబడి పోతాయి.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థిక స్థితి బాగుంటుంది. రావలసిన బాకీలు కొంతవరకు అందుతాయి. కొత్త వ్యాపారాలు, పెట్టుబడులలో అవకాశాలు లభిస్తాయి. అయితే ఆడంబరాలకు, అనవసర పనులకు ఖర్చు చేస్తారు. ప్రభుత్వపరంగా పనులు అనుకూలమవుతాయి. ఉద్యోగుల శ్రమకు గుర్తింపు లభిస్తుంది. బంధువుల నుంచి విలువైన సమాచారం పొందుతారు. కొత్త పరిచయాలు, శుభకార్యాలలో పాల్గొనడం, మంచి పలుకుబడి పొందడం జరుగుతుంది. విద్యా ప్రగతి బాగుంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

చాలాకాలం నెమ్మదిగా జరుగుతున్న పనులు వేగవంతమవుతాయి. బంధుమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆర్థికంగా బాగుండి వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. షేర్లు, పెట్టుబడులలో లాభాలుంటాయి. ఆరోగ్య పరంగా జాగ్రత్త అవసరం. శ్వాస కోశ రుగ్మతలుంటాయి. పలుకుబడి కొరకు గాని, పనులు జరుపుకోవడానికి గాని కొంత ఖర్చవుతుంది. ఉద్యోగులకు అధికారుల ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. శుభకార్య నిర్ణయాలు జరుగక పోవచ్చు. కొత్త వ్యాపారాలు ప్రస్తుతం వద్దు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

అనుకున్న పనులు త్వరితంగా జరుగుతాయి. ఆదాయం సంతృప్తికరంగా వున్నా, కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. స్థలాలు, వస్తు, వాహనాలు వంటివి కొనుగోలు చేస్తారు. సోదరుల, మిత్రుల సహకారంతో ఆర్థిక పరమైన అవసరాలు జరుపుకొంటారు. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. అధికారులతో సన్నిహితంగా వుండి గుర్తింపు పొందుతారు. కొత్త వ్యాపారాలు, కాంట్రాక్ట్ అవకాశాలు లభిస్తాయి. విద్యా విషయంగా మంచి అభివృద్ధి వుంటుంది. ప్రయాణాలు కొంత శ్రమ కల్గిస్తాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

రాజకీయ ఒత్తిడులు, అధికారుల వేధింపుల వల్ల పనులు సరిగా జరగవు. వృత్తి, వ్యాపార రంగాలలో సామాన్య ఆదాయం వుంటుంది. కుటుంబంలోని వ్యక్తులతో పేచీలు సర్దుబాటవుతాయి. వ్యాపారాభివృద్ధికి అవకాశాలు సరిగా వుండక పోవచ్చు. విద్యార్థులకు, నిరుద్యోగులకు అభివృద్ధికి అవకాశాలు లభిస్తాయి. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన బాకీలు వాయిదా పడతాయి. దబ్బుకు కొద్ది ఇబ్బంది పడతారు. పంతాలు, పట్టుదలలు మాని, సర్దుబాటు చేసుకొంటే మనస్తిమితముంటుంది.

పంచాంగం

ముహూర్తాలు

19తేది ఆదివారం ఉదయం 9.23 నుంచి 11.00 గంటలలోగా మేష లగ్నాన వ్యాపార, అక్షరాభ్యాస, కేశ ఖండన, ఉపనయన, వివాహ ముహూర్తాలున్నాయి. 23తేది గురువారం ఉదయం 9.10 నుంచి 10.48 గంటలలోగా మేష లగ్నాన శంకు స్థాపన ఉపనయన, వివాహాది శుభకార్యాలకు ముహూర్తాలున్నాయి.

ఫిబ్రవరి తిథులు

మాఘ కృష్ణపక్ష

18 శని పంచమి సా.6.38గం.ల వరకు
19 ఆది షష్టి రా.7.23గం.లవరకు
20 సోమ సప్తమి రా.7.40గం.ల వరకు
21 మంగళ అష్టమి రా.7.33గం.ల వరకు
22 బుధ నవమి రా.6.36గం.ల వరకు
23 గురు దశమి సా.5.35గం.లవరకు
24 శుక్ర ఏకాదశి సా.4.03గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం బాగుంటుంది. కుటుంబ, ఉద్యోగ పరమైన సమస్యలు సర్దుబాటవుతాయి. యంత్రాలు, వాహనాలతో పనులున్నప్పుడు జాగ్రత్త అవసరం. అపనిందలు పైనపడే అవకాశం వున్నది. ఉద్యోగ ప్రయత్నాలు కొంత ఆలస్యమవుతాయి. సహాయ పడవలసిన వారు తప్పుకుంటారు. అధికారులతో సర్దుబాటు చేసుకోవాలి. షేర్లు, పెట్టుబడుల మీద లాభాలు పెరుగుతాయి. వ్యాపార, వృత్తి పరంగా మంచి అవకాశాలుంటాయి. శుభ కార్యాలలో పాల్గొంటారు. విద్యా ప్రగతి బాగుంటుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఇతరుల వల్ల సూటిపోటి మాటలు, అపనిందలు పడవలసి రావచ్చు. ఆదాయం బాగుంటుంది. కాని ఖర్చులపై అదుపు వుండక మీ ఆలోచనలు కొత్త వస్తువులు కొనడం వంటి వాటిపై ప్రసరిస్తుంది. కాంట్రాక్టులు, అగ్రిమెంట్ల వంటివి జరిగి రాబడి పెరుగుతుంది. ఉద్యోగ ప్రయత్నాలకు అనుకూలం. ఇచ్చిపుచ్చుకొనే విషయాలలోను, ప్రత్యుత్తరాలలోను జాగ్రత్త అవసరం. వాహన, గృహ రిపేర్లుంటాయి. ఇతరులకు సహాయ పడతారు. అధికారులు, ప్రభుత్వ సహాయం అందుతుంది. అనుకున్న పనులను ఏదోవిధంగా సాధించుకొంటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వృత్తి, వ్యాపార రంగాలలో వ్యాపకం బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. ఒక్కొక్కసారి అవసరానికి రుణ సహాయం పొందినా ఆశ్చర్యం లేదు. అనుకున్న పనులలో ఆటంకాలుంటాయి. ఆరోగ్యం కూడా సరిగా వుండదు. పలుకుబడి, గౌరవాలకు ఖర్చు చేయవలసి రావచ్చు. బంధుమిత్రులతో కాలక్షేపం, శుభ కార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. కోర్టు కేసులు, ఆస్తి వ్యవహారాలు రాజీకి రాగలవు. ఆకస్మిక ప్రయాణాలుంటాయి. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు పనిభారం ఎక్కువగా వుంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

కుటుంబ సభ్యులతో స్వల్ప విభేదాలున్నా సర్దుబాటవుతాయి. ఆర్థిక వ్యవహారాలు లాభసాటిగా వుంటాయి. దూర ప్రాంతాల నుంచి ఆహ్వానాలు అందుతాయి. కొత్త వ్యాపార ఒప్పందాలు, కాంట్రాక్టులు చేసుకొనే అవకాశాలు అందుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్య బాధలు, ఖర్చులుంటాయి. పేర్లు, పెట్టుబడులలో స్వల్ప లాభాలుంటాయి. ఉద్యోగ పర్గాల వారికి అధికారుల అనుకూలత బాగుంటుంది. కొత్త వస్తువులు, వాహనాలు కొనడం జరుగుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. సేవా కార్యక్రమాలకు సహాయ పడతారు. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

చేపట్టిన ప్రతి పనిని పట్టుదలతో పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులు, బంధువుల సహాయం పొందుతారు. వృత్తి, వ్యాపార రంగాల అభివృద్ధికి మంచి కృషి వుంటుంది. కోర్టు వ్యవహారాలు, ఇతరులతో కల్గిన విభేదాలు గాని సర్దుబాటవుతాయి. మీరు ఆశించే ఆర్థిక ప్రయోజనం గల పని అనుకూలమవుతుంది. ప్రభుత్వం, అధికారుల వల్ల మంచి సహాయం పొందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు, దూర దేశ ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. విద్యా ప్రగతి బాగుంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఆర్థికంగా ఇబ్బందులుండి అవకాశాలు చేజారి పోతాయి. ఉద్యోగ నిర్వహణలో జాగ్రత్త అవసరం. బంధువర్గంలో అనారోగ్య బాధలుంటాయి. అనుకున్న ప్రతి పని సరిగా జరగక మానసిక ఆందోళన ఎక్కువగా వుంటుంది. అనవసర ఖర్చులు తప్పవు. వారాంతంలో శుభవార్తలు వింటారు. కొత్త వస్తువులు కొనడం జరుగుతుంది. బాకీలు చెల్లించవలసిన ఒత్తిడి పెరుగుతుంది. విద్యార్థులు బాగా కష్టపడి చదవాలి. పెట్టుబడి, షేర్లు మీద కొద్ది లాభాలుంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు.

ఒరిజినల్ జాతి రాళ్ళు లభించును. చిరంజీవి డైమండ్స్, గిడ్డంగివీధి, చిన్నబజార్, నెల్లూరు. ఫోన్: 2332308

జనవాణి

3వ పేజీ కొరవ

కోరిక తీర్చలేదని సజీవ దహనం చేయ ప్రయత్నించడం సభ్య సమాజం ఖండించి తీరాలి. క్షతగాత్రులైన వున్న నరసయ్య కుటుంబీకులను ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు తమలోని రాక్షస ప్రవృత్తి చాటిన ఇటుక బట్టీ యజమానులను కఠినంగా శిక్షించే విషయంలో ప్రభుత్వాధికారులు సహకరించాలి.

నెల్లూరు *వి.అరుణాచలం*

వైద్యాన్ని అందుబాటులోకి తెండి!

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అందుబాటులో లేక పోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హైకోర్టు చీవాట్లు పెట్టింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలందాలంటే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు వుండేలా చూడాలి. వైద్యులు వారు పనిచేసే చోట స్థిరనివాసం వుండేలా చర్యలు తీసుకోవాలి. మందులు అందుబాటులో వుంచాలి. అవి దుర్వినియోగం కాకుండా చూడాలి. వైద్య వృత్తిలో ప్రవేశించే వారు తొలుత గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసి తీరాలన్న నిబంధన విధించాలి. వీటితో పాటు డాక్టర్ల జీతాలు పెంచాలి.

కొదవలూరు *పి.శిరీష*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

తదితర ప్రాచ్య భాషా గ్రంథములను సప్రాధికములుగ ప్రచురించి ఎంతో భాషా సేవ యొనరించిరి. వారి భాష సేవలను గుర్తించియే ఆంధ్ర ప్రజలు వారికి 'భాషోద్ధారక' బిరుదు నొసగి గౌరవించారు.

ద్వితీయ ప్రణాళిక

రెండవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను ప్లానింగు కమిషన్ విడుదల చేసింది. ఇది చిత్తు ప్రణాళిక మాత్రమే. దీనిపై ప్రజలు, పత్రికలు, పార్లమెంటు చేయగల విమర్శలు, సూచనలు గమనించి ప్రణాళిక తుది స్వరూపం నిర్ణయించబడగలదు.

ప్రణాళిక స్వరూపం

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద 1956 నుంచి 1961 వరకు వచ్చే ఐదేండ్లలో సర్వతోముఖమైన జాతీయాభివృద్ధి సాధనకు గాను పబ్లిక్, ప్రయివేటు రంగాలు రెండిటీ కలిపి మొత్తం 7100 కోట్ల రూపాయలు వెచ్చించడానికి నిర్ణయించబడింది. ఇందులో పబ్లిక్ రంగంలో రూ.4800 కోట్లు, ప్రయివేటు రంగంలో రూ.230 కోట్లు ప్రణాళికా కాలంలోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక రకాల సాంఘికార్థికాభ్యుదయ కార్యక్రమాల కోసం ఖర్చు చేయాలని ప్లానింగు కమిషన్ వుద్దేశిస్తున్నది. ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో రాష్ట్ర ప్రణాళికలకు రూ.2214 కోట్లు ఖర్చు చేయబడగలవు.

ద్వితీయ ప్రణాళిక, రాగల ఐదేండ్లలో సాధించబడగల కేవలం సాంఘికార్థికాభ్యుదయ ప్రణాళికయే కాదు, భావి భారత భాగ్యోదయ పథకంగా దీనిని భావించవలసి వుంది.

నెల్లూరు ముచ్చట్లు

ఏసి, గోవిందరెడ్డి చిత్ర పటావిష్కరణోత్సవం

ఆంధ్ర విద్యానాథుడు సదాశివరెడ్డి ఎంఏ (ఆక్సఫర్డు) గారిచే ఏసి రెడ్డి (ద్వాదశాబ్దాల కళాశాల కార్యదర్శి), స్వర్గీయ పొణకా గోవిందరెడ్డి (కళాశాల మాజీ అధ్యక్షులు) గార్ల చిత్రపట ఆవిష్కరోత్సవం 16తేది సాయంత్రం కళాశాల భవనంలో జరుపబడింది.

సదాశివరెడ్డి గారన్న మాటలు:- 'శ్రీ గోవిందరెడ్డి గారు నెల్లూరు మండలంలో మొదటి పెద్ద మనిషి. మంచివాడు. ప్రజాక్షేమ పాలనలో అవినీతికి, అసమర్థతను సహించడు. తాను నిందల పాలవుతానన్న భయం లేకుండా, ప్రజాక్షేమం కోసం కృషి జేసేవాడు. చివరి దినాల్లో పక్షవాతంతో బాధపడ్డాడు. నేను వైజీరియాలో వున్నపుడు కూడా ఆయన ఆరోగ్యాన్ని గురించే ఆందోళన పడేవాడిని. ఆయన కోరిన పని నేను కాదని ఎరుగను."

ఏసి సుబ్బారెడ్డిని గురించి:- "పైకి భయంకరంగా కనుపించినా, హృదయం మృదులమైంది. వీరిని కెనరా రైలు ఇంజన్‌తో పోల్చవచ్చు. ప్రజా సంక్షేమమే ఆయన నిత్య కార్యక్రమం. ప్రజాహిత కార్యాలలో రూల్స్‌ను పాటించడు. వీరు రాజకీయ రంగంలో మంత్రి పదవిని పొందాలని ఆశిస్తున్నాను. అయితే ఆనాటైనా రూల్స్‌ను పాటిస్తాడని భావిస్తున్నాను. ఏసి రెడ్డి జీవితం చాంబర్లేన్ జీవితంతో పోల్చదగివుంది. వీరెప్పుడే పని మీద వచ్చినా, ముందు చూస్తుండగనే కాదనే వాడ్ని. వెంటనే కార్యావసరాన్ని బట్టి జేసేవాడిని. కాలేజీ వీరి యాజమాన్యంలో సుస్థిర పునాదులపై అభివృద్ధి నొందింది."

డాక్టర్ ఏనుగ సుందరరామిరెడ్డి గారు మాట్లాడుతూ, ఇంతకు ముందు జీతాలు సరిగ్గా ముట్టేవి కావని, ఏసి రెడ్డి హయాంలో ఆర్థిక స్థిమితం ఏర్పడిందని, విద్యార్థులు 200 నుంచి 1800 వరకు పెరిగారనీ, విద్యాబోధన అంతస్తు లయోలా కాలేజీతో సహా అన్ని కాలేజీల కంటే మిన్నగా వున్నదనీ, ఈ కాలేజి లేబరేటరీతో సమానమైంది రాష్ట్రంలో ఏదీ లేదని, వేణుగోపాలస్వామి దేవాలయం ధనం కాలేజీకి దమ్మిడీ ముట్టలేదనీ, లెక్చరర్ల జీతాలు ప్రభుత్వ స్కేళ్ల కంటే ఎక్కువగా యిస్తున్నారనీ, ఏసి రెడ్డి 12 ఏళ్ల పాలనలో కాలేజి ఎంతో అభివృద్ధి పొందిందని చెప్పారు.

ఒక్కమాట:- ఏసి రెడ్డి గారు స్వపక్ష సమైక్యత సాధించాడంటే ఇంకా అనన్యంగా శోభించగలదు.

- విమర్శకుడు

వస్తున్నా! వస్తున్నా!!

4వ పేజీ కొరవ

రేడియాలజిస్ట్ లేక ఆల్ట్రాసౌండ్ పరికరాలు నిరుపయోగంగా వున్నాయి. డ్రగ్‌స్టోర్ నుంచి నాసిరకమైన మందులు సరఫరా అవుతున్నా మంత్రి తన తనిఖీల్లో అడగడం లేదు. 10తేది పనబాక లక్ష్మి నెల్లూరు జీజీహెచ్ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులు - ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్ల నిర్వాకాన్ని వున్నమున్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రసవించాక 50 రూపాయలిస్తేనే చీరకడతారని, 100 రూపాయలిస్తే బిడ్డకు స్నానం చేయిస్తారని, మగపిల్లాడు పుడితే సిబ్బందికి 150 రూపాయలివ్వాలని మంత్రికి వివరించారు. ఎమ్మెల్యే సిఫార్సులు సైతం పట్టించుకోవడం లేదని మహిళలు చెప్పినా సిబ్బందిని గదమాయించి పరిస్థితుల్లో మార్పు వచ్చేలా చూడక, తూతూ మంత్రంగా పది నిమిషాలు ఆస్పత్రిలో తిరిగి వెళ్లడం ఎవరికి ప్రయోజనమో మంత్రి గారికే ఎరుక?

జనావాస ప్రాంతంలో సెల్‌ఫోన్ టవర్

నెల్లూరు పొదలకూరు రోడ్డులోని పద్మావతి స్కూల్ సెంటర్‌లో ఇళ్ల మధ్య సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటు చేయడంపై ఈ ప్రాంతీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని మూడంతస్తుల భవనంపై ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెల్‌ఫోన్ టవర్‌ను ప్రామాణికాలేవీ పాటించకుండా ఏర్పాటు చేశారు. వాస్తవానికి జనావాస ప్రాంతాల్లో టవర్ ఏర్పాటుకు కార్పొరేషన్ అనుమతినివ్వకూడదు. కాని ఎసిబికి చిక్కిన పాత కమిషనర్ ఉమాపతి, టవర్ ఏర్పాటు చేసిన కంపెనీ వద్ద పెద్ద మొత్తంలో లంచం తీసుకొని అనుమతిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో భూమి పైన పటిష్టమైన కాంక్రీట్‌తో నిర్మించిన టవర్‌లే కుప్పకూలిపోతున్నాయి. అటువంటిది మూడంతస్తుల భవనంపై పెద్ద టవర్ నిర్మాణం ఈ ప్రాంతంలోని గృహ యజమానులను భయపెడుతుంది. డిసెంబరు నెలలో వరుసగా వచ్చిన తుఫాన్లకు టవర్ చుట్టు ప్రక్కల ప్రాంతీయులు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన టవర్ విషయాన్ని ఈ ప్రాంతీయులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వున్నతాధికారుల స్పందన కోసం ఈ ప్రాంతీయులు ఎదురు చూస్తున్నారు.

జగన్ కళాశాల వార్షికోత్సవం

నెల్లూరులోని జగన్ డిగ్రీ, పిజి కళాశాల వార్షికోత్సవం 12తేది జరిగింది. ఎస్వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్థాపించిన ఆరేళ్లలో కళాశాల సాధించిన ప్రగతి మెచ్చుకోతగిందన్నారు. పిజి కాలేజి కంప్యూటర్ ల్యాబ్‌ను విసి ఈ సందర్భంగా ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ ఎస్వి మధుసూధన రెడ్డి, నిర్వాహకుడు జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జె.రాధాకృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంఘమిత్రలో సైన్స్‌ఫేర్

నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని సంఘమిత్ర విద్యాలయంలో 11, 12 తేదీల్లో సైన్స్‌ఫేర్ జరిగింది. 12 తేది ముగింపు సమావేశానికి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల నిపుణుడు డాక్టర్ జగదీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రముఖ శాస్త్రవేత్తలందరూ ప్రకృతి నుంచే పాఠాలు నేర్చుకున్నట్లు చెప్పారు. సైన్స్‌ఫేర్ కోసంతయారు చేసిన నమూనాలను ఒక చోట చేర్చి మ్యూజియం చేయవచ్చన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల నరసింహారావు, నేతాజి పైలట్ స్కూల్, ఆంగ్లోఫిల్ స్కూళ్ల అధినేతలు సుబ్బారెడ్డి, మల్లికార్జున రెడ్డి, కార్పొరేటర్ మేకల నరేంద్రరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. విద్యాలయం కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి, హెడ్‌మిస్ట్రెస్ జి.లీలావతి కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

లంచాలకు లింకు

4వ పేజీ కొరవ

జైలుకు వెళ్లేలా చేస్తున్నారు. ఈ విధంగా ద్వంద్వ నీతిని ప్రదర్శిస్తూ వ్యభిచారుల వద్దే ఈ మధ్య ఇద్దరు ఎస్ఐలు లక్ష లార్జించారంటే పరిస్థితి ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. నగర పోలీసులను నీతిగా బతకమని ఎస్పీ శివధర్‌రెడ్డి ఎన్ని సార్లు క్లాస్ తీసుకొన్నా కనీసం ఒక్కడిని సైతం మార్చలేక పోయారు. అవినీతి అశుద్ధం అంటే అంత రుచి ఖాకీలకు... ఏం చేద్దాం?



నెల్లూరీయుడు దివంగత డాక్టర్ కందుల రాజశేఖర్‌రెడ్డి కుమార్తె లాలిత్య సింధూర ఎంఎస్ వినోద్ కుమార్ ఎంఎస్‌ల వివాహం ఫిబ్రవరి 3తేది నెల్లూరు సిఐఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

మద్యం రాజకీయం

5వ పేజీ కొరవ

అర్ధాంతరంగా ఆపేశారు. దీంతో మందు బాబులు అవాక్కైయ్యారు. గతంలో మాదిరిగా అధిక ధర పెట్టి మద్యం కొనుగోలు చేసి పీకల వరకు తాగి కాంగ్రెస్ నేతలను తిట్లకు మళ్లుకున్నారు. కాని ఈ తిట్లు నజరానా తీసుకొన్న ఈ నేతల చెవికి సోకినట్లు లేదు.

కోర్కెలు వేలల్లో

4వ పేజీ కొరవ

తమతో పాటు ఎమ్మెల్యే బ్రదర్స్ కటౌట్లు పెట్టారు. కార్పొరేటర్లు తాటి వెంకటేశ్వర్లు, దూపకుహర్లు కూడా భక్తులను పందుగకు ఆహ్వానిస్తూ పెద్ద పెద్ద బ్యానర్లు ఏర్పాటు చేశారు. దర్గాలో హుండీల రక్షకుడు నెల్లూరు ఎమ్మార్వో భాస్కరనాయుడు వీటికి పెద్ద పెద్ద తాళాలు తగిలించాడు అయినా 12తేది రాత్రి ఒక హుండీలో సొమ్మును దోచుకొనే ప్రయత్నం సఫలం కాలేదు. గతంలో కన్నా ఈ యేడాది బారా షహీద్ దర్గాకు భక్తుల సంఖ్య పెరిగింది. ఈ విషయాన్ని నాయకులు, అధికార గణం తలకెక్కించుకొని దర్గా వద్ద శాశ్వత సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తే బాగుంటుంది.

జులాయిలు

4వ పేజీ కొరవ

రౌడీ దర్బార్‌లు, మధ్యస్థాలు, పీఠి పోట్లాటలు ఎక్కువయ్యాయి. రౌడీషీటర్లు రొమ్ము విరుచుకొని తిరుగుతున్నారు. ఇవన్నీ పోలీసులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. స్టేషన్ వరకు ఏవైనా కేసులొస్తే డబ్బు తీసుకొని రాజీ చేస్తున్నారు. పోలీసులు మరీ ఇంత అసహాయులుగా తయారైతే బాలాజీనగర్‌లో సంఘ విద్రోహ శక్తులు మరింత విజృంభించడం ఖాయం. ఇప్పటికైనా పోలీసు కుంభకర్ణ నిద్ర వీడాలి.

ఎస్పీకి బ్రేక్

4వ పేజీ కొరవ

శివధర్‌రెడ్డిని పంచాయతీ ఎన్నికల వరకు కొనసాగించాలన్నది ప్రజా ప్రతినిధుల మనోగతం. దీనిమూలంగాను, కుమార్తె పెళ్లి వుండడంతో కొత్త ఎస్పీ సూర్యనారాయణ పది రోజుల పాటు సెలవు పెట్టారట. నెల్లూరులో బాధ్యతల స్వీకరణకు ముందు తమకు తెలియజేయమని పోలీసు వున్నతాధికారులు సూర్యనారాయణకు సూచించారట. దీంతో కొత్త ఎస్పీ బాధ్యతల స్వీకరణపై సందిగ్ధ పరిస్థితి నెలకొని వుంది.



దగదర్తి మండలం దామరమడుగులో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

ఓకే!! ఓకే!!!

9వ పేజీ కొరవ

చిత్రానికి ఓకే చెప్పాను. మళయాళం, తమిళ చిత్రాల్లోనూ మంచి పాత్రలు దొరికితేనే నటిస్తున్నానంది. అన్నట్లు ముంబాయికి చెందిన ఒక పత్రిక దేశంలోని యాభై మంది అందమైన వ్యక్తుల్లో త్రియా రెడ్డిని ఒకరిగా ఎంపిక చేసింది. అయినా గ్లామర్‌కు పనికిరానని చెప్పడం త్రియకే చెల్లిందనాలి.

రసరమ్యం

9వ పేజీ కొరవ

అనుబంధాన్ని రహస్యంగా వుండాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒకటి, రెండేళ్ల తర్వాత ఆ అనుబంధం ఇక కొనసాగించడం కష్టమని భావించినప్పుడు దాన్ని అంతటితో తుంచేయగల దమ్ము నాలో వుంది. కొంతమంది వనితలు ప్రేమలో పడినా ఆ సంగతిని చెప్పేందుకు తట పటాయిస్తుంటారు. వాస్తవంగా నా తర్వాత సినిమాలో ఇతివృత్తం ఏమిటో తెలుసా... ఓ స్త్రీని మగవాళ్లు అంగడిబొమ్మలా తనేమిటో తన వాళ్లకు తిరిగి ఆమె తెలియ జేయడ మేనంది.

నేను రెడీ

9వ పేజీ కొరవ

జాన్ అబ్రహాం బెంగాలీ భామ లిపాసను ప్రియుడన్న సంగతి అందరికీ తెలిసిందే. ఇటీవల హైదరాబాద్ వచ్చిన లిపాసను నటిగా కావడానికి కారణమడిగితే, 17 ఏళ్ల వయసులో ఫేమస్ ఫోర్డ్ సూపర్ మాడల్స్ కాంటెస్ట్‌లో గెలుపొందడమంది. ఈ పోటీలో గెలిచాక క్లోజప్, పాంటీన, బెంజర్, లాక్మే వుత్పత్తులకు మాడల్‌గా పనిచేశాను. ఆ తర్వాత నేను నటించిన 'జిస్మ్' సినిమా నన్ను వెనక్కు తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా చేసింది. నాకు జాన్ అబ్రహాం వంటి అందగాడైన ప్రేమికుడు దొరికాడు. ఈ జీవితానికి ఇంకా అవసరాలేమీ లేవు. అన్నీ అనుకూలిస్తే సినిమా నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాలనూ క్షుణ్ణంగా అధ్యయనం చేసి త్వరలోనే ఒక చిత్రాన్ని తీస్తానంది.

నెల్లూరు ప్రజల పుత్రిక - నిజాల నిప్పు కణిక

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354

మీ ఆశలకు ఇప్పుడు జమీన్‌రైతు



గొడుగు పట్టింది

చందా ఒకటే - లాభాలు రెండు

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "2 ఫోల్డ్" గొడుగు ఉచితం



కేవలం రూ.150లు

జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి
ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!
(1-12-2005 నుండి 31-3-2006వరకు మాత్రమే)

చందా చెల్లించిన వెంటనే రశీదుతోపాటు కానుక అడిగి తీసుకోండి.
ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డిడి (చెక్కులు స్వీకరించబడవు)
ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి
కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు చెప్పే నిజాలు - అక్రమార్కుల గుండెల్లో శేరామీతాలు

No. PLG/NL/79-8/06

పాగాకు రైతుల గోడు

5వ పేజీ తొరవ

పట్ల తమ దృక్పథాన్ని మార్చుకోలేక పోతున్నాయి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వుండగా ప్రతివక్ష నేత హోదాలో వున్న ఇవ్వటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 2004 ఫిబ్రవరి 21న మర్రిపాడు మండలం దిసిపల్లెలో వున్న భారత పొగాకు బోర్డు వారి వేలం కేంద్ర సముదాయాన్ని సందర్శించారు. ఇవ్వుడు ఎమ్మెల్యే, ఎంపిల హోదాలో వున్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి రాజమోహనరెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వి.సుందరరామిరెడ్డి తదితరులు కూడా ఆయన వెంట వచ్చారు. పొగాకు కొనుగోళ్లలో సాధక బాధకాలను రైతులను, అధికారులను, వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులకు, రైతులకు మధ్య పొగాకు బోర్డు పెళ్లిళ్ల పేరయ్యలా కాకుండా, బిడ్డల క్షేమం కోరే తల్లిలా వ్యవహరించాలని సూత్రీకరించారు. కానీ ఆ తర్వాత షరా మామూలే. వ్యాపారులు చెప్పిందే వేదం. వేలంలో అధికారులు పాడిందే పాటగా కాలం దొర్లిపోతున్నదని రైతులు ఆవేదన చెందుతున్నారు. కష్టించి పంట పండించే రైతు శ్రేయస్సుకు పొగాకు బోర్డు తగిన ప్రణాళికతో సిద్ధమైతే తప్ప పరిశ్రమ మనుగడ సాగించటం సాధ్యం కాదని నివుణులంటున్నారు. ఉన్నతాధికారులు ఆ దిశగా చొరవ చూపాల్సిన అవసరం వుంది.

విధులకు హాజరు కాని రైల్వే వుద్యోగులు

బిట్రగుంటలో వనిచేసే రైల్వే వుద్యోగులు విధులకు సరిగా హాజరు కావడం లేదు. ఉదయం హాజరు పట్టీలో సంతకం పెట్టి శాఖాపరమైన విధుల్లో వుండక బయట పనుల్లో బిజీగా వుంటున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే వుద్యోగులు రకరకాల వ్యాపారాలు, వ్యాపకాల్లో బిజీగా మునిగి తేలుతున్నారు. రైల్వే వున్నతాధికారులకు నెలసరి మామూళ్లు ఇవ్వడం వల్ల వీరిని గూర్చి అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో పై స్థాయి అధికారులే కార్యాలయానికి రాకపోవడంతో క్రింది స్థాయి వుద్యోగులు వీరి బాటలో నడుస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే వారి వుదాసీన వైఖరి వల్లే గత ఏడాది భారీ వర్షాలకు అల్లూరు రోడ్డు - బిట్రగుంట రైల్వేస్టేషన్ల మధ్య దెబ్బతిన్న బ్రిడ్జి స్థానే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు నెలలు పట్టింది. బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్న బిట్రగుంట రైల్వే వుద్యోగులను సక్రమ మార్గాన నడిపించే బాధ్యతను రైల్వే వున్నతాధికారులు స్వీకరించాలి.

SONY Xplod MP3 with 2 YEARS WARRANTY


CAR ZONE

EXTRA FITTING SHOW ROOM

Opp: పెట్రోల్ బంకు, కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.

Ph: 5529991, 2309790, Cell: 94406 91303

ప్రజా నాయకుడు మీరు...



ప్రజాసేవే మీ లక్ష్యం
నిస్వార్థం మీ అభిమతం
పార్టీలో నిబద్ధతకు
నిలువుటద్దం మీరు...
అరుదైన వ్యక్తిత్వం గల నాయకునిగా
పార్టీ మిమ్మల్ని చూసి గర్వపడుతుంది.
71వ వసంతంలో అడుగిడుతున్న
మీకు మా శుభాకాంక్షలు.

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు

మాజీ ముఖ్యమంత్రి, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు




మేడా సునీల్‌కుమార్‌రెడ్డి
వెంకటగిరి ఇన్‌ఛార్జి

అల్లం చంద్రమోహన్ రావు
మున్సిపల్ ఛేర్మన్, వెంకటగిరి



ఉత్తరక్రియలు



శ్రీ వంటేరు కోదండరామిరెడ్డి గారు

'ఏ' క్లాస్ కాంట్రాక్టర్,
VKRR బస్ ఓనర్, తిరుపతి

జననం	మరణం
10.12.1925	08.02.2006

మా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి, మాకు ఉన్నత స్థాయిని కల్పించి
మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నత వ్యక్తి

శ్రీ వంటేరు కోదండరామిరెడ్డి గారు

08.02.2006తేది బుధవారం పరమపదించారు. వారి పవిత్ర ఆత్మకు
శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఉత్తరక్రియలు : 22.02.06తేది బుధవారం ఉదయం కావలి, జలదంకి
మండలం, బ్రాహ్మణక్రాక గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

భార్య: **వంటేరు కమలమ్మ**

కుమారులు	-	కోడళ్లు	మనుమలు	మనుమరాళ్లు
వంటేరు తిరుమలకొండారెడ్డి	-	శ్రీదేవి	చైతన్యరెడ్డి	హిమబిందు,
వంటేరు సుధాకర్‌రెడ్డి	-	శ్రీదేవి	సాయిచరణ్‌రెడ్డి	నీలిమ
వంటేరు శ్రీనివాస్‌రెడ్డి	-	అమరావతమ్మ	సంటిరెడ్డి, రోహిత్‌రెడ్డి	
వంటేరు అనంతపద్మనాభరెడ్డి	-	విజయలక్ష్మి		హర్షితారెడ్డి
కుమార్తె	-	అల్లుడు		
పెళ్లేటి వెంకటలక్ష్మి	-	లేటు వేణుగోపాలరెడ్డి, IPS	మనోజ్‌కుమార్‌రెడ్డి	

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.